



ఎంఈఓతో మాట్లాడుతున్న హర్ష్ చౌదరి

పాఠశాలల్లో ఏఐ బోధన భేష్

అసిస్టెంట్ కలెక్టర్ హర్ష్ చౌదరి

కొడంగల్ /కొడంగల్ రూరల్, సెప్టెంబరు 26 (ఆంధ్రజ్యోతి): కొడంగల్ మండలంలోని చిన్ననందిగామ, ఐనన్‌పల్లి, బుల్కాపూర్, చిట్లపల్లి తండా, హుస్సేన్‌పూర్ పాఠశాలలను గురువారం అసిస్టెంట్ కలెక్టర్ శ్రీ హర్ష్ చౌదరి సందర్శించారు. పాఠశాలల్లో అమలు చేస్తున్న కంప్యూటర్ ఆధారిత ఏఐ బోధన పట్ల ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఎంఈవో శ్రీరామ్‌రెడ్డి, ఏఎంవో శ్రీరాములు, హెచ్‌ఎంలు భారతి, మౌనిక, జయభారతి, సాయి కిరణ్, క్రాంతికుమార్ పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ మను చౌదరి

రోడ్ల నిర్మాణంలో వేగం పెంచాలి

మేడ్చల్ కలెక్టర్ మను చౌదరి

మేడ్చల్, సెప్టెంబరు 25 (ఆంధ్రజ్యోతి ప్రతినిధి): ప్రభుత్వం చేపట్టిన జాతీయ రహదారుల నిర్మాణ పనులను వేగవంతం చేయాలని కలెక్టర్ మనుచౌదరి అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో రోడ్ల నిర్మాణాలపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతీయ రహదారుల నిర్మాణానికి స్థల సేకరణ, పరిహారం పంపిణీ ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు. అందులో భాగంగా ఉత్పన్నమయ్యే సమస్యలను వెంటనే పరిష్కరించేందుకు తగు చర్యలు చేపట్టాలన్నారు. సమావేశంలో అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి, ఆర్డీవో వెంకటఉపేంద ర్‌రెడ్డి, ఎన్డీసీఎల్ సూపరింటెండెంట్ మాలతి, ఎన్‌హెచ్‌ఏపీడీ శ్రీనివాస రావు, మేడ్చల్ తహసీల్దార్ భూపాల్, తదితరులు పాల్గొన్నారు.



బతుకమ్మ సంబురాల్లో జిల్లా అధికారులు

కలెక్టరేట్‌లో బతుకమ్మ సంబురం

మేడ్చల్, సెప్టెంబరు 25 (ఆంధ్రజ్యోతి ప్రతినిధి) : మేడ్చల్- మల్కాజిగిరి కలెక్టరేట్ ఆవరణలో గురువారం వివిధ జిల్లా శాఖల అధికారుల ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలు నిర్వహించారు. వివిధ రకాల పూలతో అందంగా తీర్చిదిద్దిన బతుకమ్మలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అదనపు కలెక్టర్ రాధికా గుప్తాతో పాటు పలువురు జిల్లా అధికారులు బతుకమ్మ ఆడారు. అధికారులతో పాటు కింది స్థాయి అధికారులు, సిబ్బంది ఈ వేడుకలో పాల్గొన్నారు. బతుకమ్మ పాటలు, నృత్యాలతో కలెక్టరేట్ ఆవరణ సందడిగా మారింది. కార్యక్రమంలో డీఈవో విజయకుమారి, సీపీవో శేఖర్, జిల్లా బీసీ వెల్ఫేర్ అధికారి ఝాన్సీరాణి, ఎస్సీ వెల్ఫేర్ అధికారి వినోద్, మైనారిటీ అధికారి, ఉపాధి కల్పనాధికారి రాధిక, తదితరులు పాల్గొన్నారు.

జిల్లాల వారీగా రిజర్వ్‌డ్ దుకాణాలు

కేటగిరి	వికారాబాద్	మేడ్చల్
ఎస్సీ	09	12
ఎస్టీ	02	02
గౌడ్	06	23
అన్ రిజర్వ్‌డ్	42	169
మొత్తం	59	206

జిల్లాలో మద్యం దుకాణాల కోసం దరఖాస్తు చేసుకునేందుకు గెజిట్ నోటిఫికేషన్ విడుదలైంది. డిసెంబరు ఒకటో తేదీ నుంచి అమల్లోకి రానున్న 2025-27 సంవత్సరాలకు సంబంధించి వికారాబాద్ జిల్లాలో 59, మేడ్చల్ జిల్లాలో 206 మద్యం దుకాణాల ఏర్పాటుకు దరఖాస్తులను ఆహ్వానిస్తూ నోటిఫికేషన్ విడుదల చేశారు. కాగా, వికారాబాద్ లో 17, మేడ్చల్‌లో 37 దుకాణాలను రిజర్వ్‌గా ప్రకటించారు. ఒక్కో దుకాణానికి దరఖాస్తు చేసుకునేందుకు ఫీజు రూపంలో రూ.3 లక్షలు డీడీ లేదా చలానా చెల్లించాల్సి ఉంటుంది.



కొత్త కిక్కు!

మద్యం నూతన దుకాణాలకు నోటిఫికేషన్



మేడ్చల్ కలెక్టరేట్‌లో డ్రాలో ఎంపికైన దుకాణం నంబర్‌ను చూపుతున్న కలెక్టర్ మను చౌదరి

నేటి నుంచి అక్టోబరు 18వరకు దరఖాస్తుల స్వీకరణ

23న కలెక్టరేట్‌లో లాటరీ ద్వారా దుకాణాల కేటాయింపు

2025 డిసెంబరు నుంచి 2027 నవంబరు వరకు లైసెన్స్

వికారాబాద్‌లో 59, మేడ్చల్‌లో 206 దుకాణాలు

సర్కిళ్ల వారీగా దుకాణాలు

సర్కిల్	దుకాణాలు
తాండూరు	18
వికారాబాద్	15
పరిగి	12
కొడంగల్	08
మోమిన్‌పేట్	06
మేడ్చల్	118
మల్కాజిగిరి	88

వికారాబాద్/మేడ్చల్, సెప్టెంబరు 25 (ఆంధ్రజ్యోతి ప్రతినిధి): వికారాబాద్ మునిసిపల్ కార్యాలయం ఆవరణలోని జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ కార్యాలయం ఆవరణలో ఈనెల 26 తేదీ నుంచి అక్టోబరు 18వ వరకు ఉదయం 11 నుంచి సాయంత్రం వరకు దరఖాస్తులు స్వీకరించనున్నారు. అక్టోబర్ 23న ఉదయం 11 గంటలకు కలెక్టరేట్‌లో కలెక్టర్ సమక్షంలో డ్రా తీసి మద్యం దుకాణాలను ఖరారు చేసి అనుమతులు జారీ చేయనున్నారు. వికారాబాద్ జిల్లాలోని మద్యం దుకాణాలు మూడు స్లాబ్‌ల ఎక్సైజ్ వార్షిక ఫీజు పరిధిలోకి రానున్నాయి. 5వేల లోపు జనాభా ఉన్న ప్రాంతాల్లో వార్షిక ఎక్సైజ్ ఫీజుగా రూ.50 లక్షలు చెల్లించాల్సి ఉంటుంది. 5,001 నుంచి 50 వేల మధ్య జనాభా ఉన్న ప్రాంతాలకు రూ.55 లక్షలు, 50,001 నుంచి లక్ష మధ్య జనాభా ఉన్న ప్రాంతాలకు రూ.60 లక్షలు ఎక్సైజ్ లైసెన్సు ఫీజుగా చెల్లించాల్సి ఉంటుంది. జిల్లాలో రూ.50 లక్షల స్లాబ్ పరిధిలోకి 14 దుకాణాలు రాగా, రూ.55 లక్షల స్లాబ్ పరిధిలో 28 దుకాణాలు, రూ.60 లక్షల స్లాబ్ పరిధిలోకి 17 దుకాణాలు

మిగతా 8వ పేజీలో...



వికారాబాద్ కలెక్టరేట్‌లో రిజర్వు కేటగిరీలకు కేటాయించే దుకాణాలను డ్రా తీస్తున్న కలెక్టర్ ప్రతీక్‌జైన్

ఒక్కరు ఎన్ని దరఖాస్తులైనా చేసుకోవచ్చు

నేటి నుంచి వచ్చేనెల 18వ తేదీలోగా తమ దరఖాస్తులను జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ కార్యాలయంతో పాటు డిప్యూటీ కమిషనర్, రంగారెడ్డి జిల్లా, ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ కమిషనర్ కార్యాలయాల్లో అందజేయవచ్చు. దరఖాస్తుదారులు నిర్ణీత దరఖాస్తుతో పాటు రూ.3 లక్షల డీడీ లేదా చలానా, మూడు పాస్‌పోర్ట్ సైజ్ ఫొటోలు, ఆధార్ కార్డు, పాన్‌కార్డు కాపీలతో దరఖాస్తు చేసుకోవాలి. ఒక్కరు ఎన్ని దుకాణాలైనా దరఖాస్తు చేసుకోవచ్చు.

- విజయభాస్కర్, జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారి, వికారాబాద్



సహపంక్తి భోజనం చేస్తున్న బీజేపీ నాయకులు

దీన్‌దయాల్‌కు ఘన నివాళి

తాండూరు, సెప్టెంబరు25 (ఆంధ్రజ్యోతి): సేవపక్షం -2025లో భాగంగా బీజేపీ ఆధ్వర్యంలో తాండూరులో గురువారం దీన్‌దయాల్ ఉపాధ్యాయ జయంతిని సీతారాంపేట్‌లో శక్తి కేంద్రం ఇన్‌చార్జి జిల్లా కార్యదర్శి జుంటుపల్లి వెంకట్ అధ్యక్షతన నిర్వహించారు. స్థానిక ప్రజలతో బీజేపీ జిల్లా అధ్యక్షులు డాక్టర్ రాజశేఖర్ రెడ్డి, జిల్లా ఎన్నికల ఇన్‌చార్జి బాలేశ్వర్ గుప్తా ఆధ్వర్యంలో సహపంక్తి భోజనం చేశారు. కార్యక్రమంలో జిల్లా బీజేపీ ప్రధాన కార్యదర్శి పటేల్ విజయ్‌కుమార్, ఉపాధ్యక్షులు గోరేపల్లి సుదర్శన్ గౌడ్, సాయిరెడ్డి, పట్టణ ఎస్సీ మోర్చా అధ్యక్షులు మ్యాతరి లాలయ్య తదితరులు పాల్గొన్నారు. అంతకుముందు దీన్‌దయాల్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

అలైన్మెంట్ మార్చకపోతే ఆత్మహత్యే శరణ్యం



ర్యాలీగా వస్తున్న భూ బాధిత రైతులు

ట్రిపుల్‌ఆర్ బాధిత రైతుల ఆందోళన

పూడూరు/ వికారాబాద్, సెప్టెంబరు 25, (ఆంధ్రజ్యోతి): ట్రిపుల్‌ఆర్ అలైన్మెంట్‌ను మార్చకపోతే తాము ఉరేసుకుని ఆత్మహత్య చేసుకుంటామని బాధిత రైతులు నిరసన ర్యాలీ చేపట్టారు. గురువారం పూడూరు మండల పరిధిలోని రాకంచర్లలో బాధిత రైతులు నేషన్ హైవే రోడ్డు నుంచి రాకమ్మ దేవాలయం వరకు నిరసన ర్యాలీ నిర్వహించారు. అనంతరం రాకంచర్ల లక్ష్మీనర్సింహ స్వామి ఆలయం వద్ద సమావేశం ఏర్పాటు నిర్వహించారు. కాగా, ఈ సమావేశానికి ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ 50 సర్వే నంబర్లలో 200 మంది రైతులకుపైగా నష్టపోతున్నామని వివరించారు. రెండు కోట్ల విలువ చేసే భూమికి రూ.9లక్షలు ఇస్తే ఎలా అని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. అనంతరం ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ ట్రిపుల్ ఆర్ రోడ్డు అలైన్మెంట్ వ్యవహారంపై కేంద్రమంత్రి నితిన్ గడ్కరి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి మాట్లాడతానని తెలిపారు.

రైతులకు న్యాయం చేయాలి : ఎంపీ కొండా

జిల్లాలో రీజనల్ రింగ్ రోడ్డు ప్రస్తుత అలైన్మెంట్‌తో రైతులకు అన్యాయం జరుగుతుందని చేవెళ్ల ఎంపీ విశ్వేశ్వర్‌రెడ్డి పేర్కొన్నారు. గురువారం ఆయన రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డిని కలిసి ఈ మేరకు వినతి పత్రం అందజేశారు. పెద్ద భూస్వాముల భూములకు నష్టం కలుగకుండా, చిన్న రైతుల భూములే ఈ నిర్మాణంలో కోల్పోయే ప్రమాదం ఉందని దీంతో వారు జీవనోపాధి కోల్పోతున్నారని మంత్రికి వివరించారు. దీంతో పాటు స్థానిక ప్రజలకు ఆధ్యాత్మిక సంబంధం కలిగిన చారిత్రక రాకమ్మ దేవాలయం కూడా కొత్త అలైన్మెంట్ వల్ల ప్రమాదంలో పడుతుందని తెలిపారు.



మంత్రి కోమటిరెడ్డికి వినతి పత్రం అందజేస్తున్న ఎంపీ



ప్రజలతో మాట్లాడుతున్న డీఎస్పీ శ్రీనివాస్‌రెడ్డి

యువత డ్రగ్స్‌కు దూరంగా ఉండాలి

డీఎస్పీ శ్రీనివాస్ రెడ్డి

వికారాబాద్, సెప్టెంబరు 25 (ఆంధ్రజ్యోతి): యువతను డ్రగ్స్‌కు దూరంగా ఉండాలని వికారాబాద్ డీఎస్పీ శ్రీనివాస్‌రెడ్డి సూచించారు. గురువారం వికారాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని రాజీవ్ గృహకల్పలో డీఎస్పీ ఆధ్వర్యంలో సబ్ డివిజన్ పోలీస్ అధికారులతో కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమం నిర్వహించారు. ఈ తనిఖీల్లో సరైన పత్రాలు లేని 41 ద్విచక్రవాహనాలు, 2 ఆటోలు, నాలుగు చక్రాల వాహనంతో సహా మొత్తం 44 వాహనాలను అదుపులోకి తీసుకుని సీజ్ చేశారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ ఎలాంటి అవాంఛనీయమైన సంఘటనలు జరుగకుండా, చట్ట వ్యతిరేకమైన కార్యకలాపాలను నిర్మూలించడానికే ఈ కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. కాలనీవాసులు భయం లేకుండా జీవించాలని, ఎవరైనా అనుమానాస్పదంగా కనిపిస్తే పోలీసులకు సమాచారం అందించాలి. మంచి భవిష్యత్తు కోసం యువత చదువు, ఉపాధిపై దృష్టి పెట్టాలన్నారు. సైబర్ నేరాల గురించి ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండి ఫ్రాడ్స్ జరిగితే వెంటనే 1930 నంబర్‌కు కాల్ చేయాలని సూచించారు. కార్యక్రమంలో వికారాబాద్ సీఐ భీమ్‌కుమార్, ధారూరు సీఐ రఘురాములు, మరో సీఐ, 9 మంది ఎస్ఐలు, ఆరుగురు ఏఎస్ఐలు, 45 మమంది కానిస్టేబుల్స్ సహా మొత్తం 63 మంది అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



శ్వేతను తన భర్త ప్రవీణ్‌కు అప్పగిస్తున్న పోలీసులు

ప్రేమ వివాహం కథ సుఖాంతం

భర్త చెంతకు భార్యను చేర్చిన పోలీసులు


ఆరుగురిపై కేసు నమోదు.. ముగ్గురి అరెస్ట్

కీసర రూరల్, సెప్టెంబరు 25 (ఆంధ్రజ్యోతి): 'ప్రేమ వివాహం' కథ ఎట్టకేలకు సుఖాంతమైంది. మేడ్చల్ జిల్లా దమ్మాయిగూడ మున్సిపాలిటీ నర్సంపల్లిలో ప్రేమ వివాహం చేసుకున్న తమ కూతురు శ్వేతను బుధవారం బలవంతంగా అత్తారింటి నుంచి తీసుకెళ్లిన విషయం తెలిసిందే. అయితే గురువారం రాత్రి శ్వేతను వారి తల్లిదండ్రుల నుంచి పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అనంతరం ఆమెను తన భర్త ప్రవీణ్‌కు అప్పగించారు. అంతకు ముందు తన భార్యను బలవంతంగా ఎత్తుకెళ్లిన వారిపై చర్యలు తీసుకోవాలంటూ బాధితుడు ప్రవీణ్, అతడి కుటుంబ సభ్యులు కీసర పోలీస్ స్టేషన్ ఎదుట ఆందోళనకు దిగారు. ఈ సందర్భంగా వారు బాధ్యులపై చర్యలు తీసుకోవాలని, ప్రవీణ్ భార్యను వెంటనే తమకు అప్పగించాలని కోరుతూ పోలీసులను డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఇన్‌స్పెక్టర్ ఆంజనేయులు మాట్లాడుతూ శ్వేతను ఎత్తుకెళ్లిన ఆమె తల్లిదండ్రులతో పాటు మరో నలుగురిపై కేసు నమోదు చేశామని తెలిపారు. అందులో ముగ్గురిని ఇప్పటికే అదుపులోకి తీసుకున్నామని మరో ముగ్గురి గురించి వెతుకుతున్నట్లు వివరించారు. అయితే ప్రవీణ్ ఇంట్లోకి వెళ్లి వారిపై దాడి చేసిన వారిని గుర్తించి, న్యాయస్థానం ఎదుట హాజరు పరచనున్నట్లు సీఐ ఆంజనేయులు తెలిపారు.

తప్పుల తడక

ఉద్యోగ విరమణ చేసిన వారికీ ఎన్నికల విధులు

నేడు ఎన్నికల సిబ్బందికి శిక్షణా తరగతులు



వికారాబాద్, సెప్టెంబరు 25 (ఆంధ్రజ్యోతి ప్రతినిధి) : ఎన్నికల విధుల కేటాయింపులకు సంబంధించి ఎలాంటి తప్పిదాలు చోటు చేసుకోకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాల్సిన అధికారులు తమకు పట్టనట్లు తప్పుల తడకగా ఉత్తర్వులు జారీ చేయడం పట్ల ఉద్యోగులు మండిపడుతున్నారు. స్థానిక సంస్థల ఎన్నికల విధులు నిర్వహించే సిబ్బందికి శుక్రవారం శిక్షణా తరగతులు ఏర్పాటు చేశారు. వారందరికీ శిక్షణా తరగతులకు హాజరు కావాలంటూ గురువారం సమాచారం అందించారు. అయితే ఉద్యోగ విరమణ చేసిన పలువురు ఉద్యోగులకు కూడా తరగతులకు హాజరు కావాలంటూ ఉత్తర్వులు జారీ కావడం గమనార్హం. పరిగి జెడ్పీ బాలికల ఉన్నత పాఠశాల జీహెచ్‌ఎంగా పనిచేసిన బి.కృష్ణారెడ్డికి, గడిసింగాపూర్ జెడ్పీహెచ్‌ఎస్ జీహెచ్‌ఎంగా పనిచేసిన కరణం అనంతరావులకు తాండూరు మండలం, అంతారం రైతు వేదికలో జరిగే ఎన్నికల శిక్షణా తరగతులకు హాజరు కావాలంటూ సమాచారం అందించారు. అలాగే పరిగి ఎంపీపీఎస్ (బాలికలు) హెచ్‌ఎంగా పనిచేసిన వడ్ల కనకాచారికి మోమిన్‌పేట రైతు వేదికలో జరిగే శిక్షణా తరగతులకు హాజరు కావాలని సమాచారం ఇచ్చారు. ఎన్నికల నిర్వహణ కోసం అవసరమైన సిబ్బంది వివరాలను ఇది వరకే పోర్టల్‌లో పొందుపరిచిన విషయం తెలిసిందే. కాగా, వారిలో 30 శాతం పైగానే ఉద్యోగులు పనిచేసే స్థానాలు మారినా.. వారికి పాత స్థానాలతోనే ఉత్తర్వులు వెలువడడం గమనార్హం. ఒక్కో ఉద్యోగికి శిక్షణా తరగతులు హాజరు కావాలంటూ 4, 5 మండలాల నుంచి ఉత్తర్వులు జారీ కావడం గమనార్హం. ఉద్యోగ విరమణ చేసిన, బదిలీలు, పదోన్నతులపై వెళ్లిన ఉద్యోగుల వివరాలను పోర్టల్‌లో అప్డేట్ చేయకుండానే ఉత్తర్వులు జారీ చేయడంతో తప్పులు చోటు చేసుకున్నాయి.

మీ చెంతకే భవిష్య నిధి

29న అవగాహన శిబిరాలు

పీఎఫ్ సమస్యల పరిష్కారానికి సదవకాశం



(ఆంధ్రజ్యోతి, రంగారెడ్డిజిల్లా ప్రతినిధి) : ఉద్యోగులు, ఆయా సంస్థల యజమానులకు సంబంధించిన సమస్యల పరిష్కారానికి ఉద్యోగుల భవిష్య నిధి సంస్థ ఈనెల 29న 'మీ చెంతకే భవిష్య నిధి' (నిధి ఆప్కే నికత్- 2.0) అనే కార్యక్రమాన్ని నిర్వహిస్తోంది. వివిధ సంస్థలు, పరిశ్రమల్లో పనిచేసే ఉద్యోగులు, యజమానులకు 'భవిష్య నిధి' (పీఎఫ్) సమస్యలపై అవగాహన పెంపొందించేందుకు పలు ప్రాంతాల్లో అవగాహన శిబిరాలు నిర్వహిస్తున్నట్లు రంగారెడ్డి, హైదరాబాద్-2 ప్రాంతీయ కార్యాలయం సహాయ భవిష్య నిధి కమిషనర్ ఓ ప్రకటనలో తెలిపారు. దేశ వ్యాప్తంగా చేపట్టిన ప్రచార కార్యక్రమాల్లో భాగంగా జిల్లా స్థాయిలో ఈ అవగాహన శిబిరాలు నిర్వహిస్తున్నామని, వీటిని అందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. రంగారెడ్డి ప్రాంతీయ కార్యాలయ పరిధిలోకి వచ్చే ఎనిమిది జిల్లాలకు సంబంధించి ఎనిమిది ప్రదేశాల్లో నిధి ఆప్కే నికత్ 2.0 (నాన్) కార్యక్రమాన్ని ఈనెల 29వ తేదీన ఉదయం 9గంటల నుంచి సాయంత్రం 5-45 గంటల వరకు నిర్వహించనున్నారు. రంగారెడ్డి, హైదరాబాద్, వికారాబాద్, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, నారాయణపేట, గద్వాల్, వనపర్తి జిల్లాలకు చెందిన వారు ఈ కింద సూచించిన శిబిరాలకు హాజరై పీఎఫ్ సమస్యలను పరిష్కరించుకోవాలని, అనుమానాలను నివృత్తి చేసుకోవాలని అధికారులు సూచించారు.

జిల్లాల వారీగా అవగాహన శిబిరాలు

జిల్లా	అవగాహన శిబిరం జరిగే ప్రాంతం
రంగారెడ్డి	సైంట్ లిమిటెడ్, ప్లాట్ నంబరు 11 ఇన్ఫోసిటీ, సాఫ్ట్‌వేర్ లేఅవుట్, హైటెక్, మాదాపూర్
హైదరాబాద్	ఓషన్ పార్కు, గండిపేట
వికారాబాద్	ఎంకార్ ప్యాకేజింగ్ ప్రై.లిమిటెడ్, దామరగిద్ద, చేవెళ్ల మండలం
మహబూబ్‌నగర్	జయప్రకాష్ నారాయణ కాలేజీ, రాయచూర్ రోడ్డు, మహబూబ్‌నగర్
నాగర్ కర్నూల్	ఎస్‌ఎల్‌బీహెచ్‌ఈపీ, టీజీ జెన్‌కో, శ్రీశైలం నాగర్‌కర్నూల్
నారాయణపేట	డీఆర్‌డీఓ కార్యాలయం, నారాయణపేట
గద్వాల్	శారద హైస్కూల్, గద్వాల్
వనపర్తి	గాయత్రీ బీఎడ్ కాలేజీ, గోపాల్‌పేట రోడ్, వనపర్తి

పదవీ విరమణ శుభాకాంక్షలు తెలియజేయాలనుకుంటున్నారా...?

మీ కుటుంబ సభ్యులలో మీ బంధుమిత్రులలో మీ సహోద్యోగులలో ఎవరైనా పదవీ విరమణ చేస్తున్నారా..? అయితే వారికి తీపి గుర్తుగా ఆంధ్రజ్యోతి ద్వారా అందించండి ఆత్మీయ శుభాకాంక్షలు



ఆంధ్రజ్యోతి

అందిస్తోంది సులువైన మార్గం ఉద్యోగవిరమణ ప్రకటనలకు

25% డిస్కౌంట్ సిటీ /జిల్లా ప్రకటనకు
15% డిస్కౌంట్ జోన్ ప్రకటనకు

రంగారెడ్డి జిల్లా : 99854 10120
వికారాబాద్ జిల్లా : 91776 43744
మేడ్చల్ జిల్లా : 99854 10906

ప్రతి ప్రకటనపై GST 5% వర్తిస్తుంది.

పట్టుదలతో చదివి.. గ్రూప్1 ఉద్యోగాలు సాధించి

● ఫలితాల్లో మెరిసిన ఉమ్మడి జిల్లా అభ్యర్థులు



వర్షిత తుప్పలి మౌనిక మారుతియాదవ్ జయకృష్ణ సస్యరెడ్డి

ధారూరు, సెప్టెంబరు 25(ఆంధ్రజ్యోతి): టీజీ పీఎస్సీ బుధవారం ప్రకటించిన గ్రూప్1 తుది ఫలితాల్లో ఉమ్మడి రంగారెడ్డి జిల్లాకు చెందిన పలువురు అభ్యర్థులు ఉద్యోగాలు సాధించారు. ధారూరు మండలం నాగారానికి చెందిన టీచర్లు నరేందర్‌రెడ్డి-నవనీత దంపతుల కూతురు వర్షిత గ్రూప్-1 ఫలితాల్లో డీఎస్పీగా ఎంపికైంది. ప్రస్తుతం వర్షిత యాదాద్రి-భువనగిరి జిల్లా నారాయణ్‌పూర్ మండల వ్యవసాయాధికారిగా పనిచేస్తున్నారు. ఆమె టెన్త్ వరకు వికారాబాద్‌లో చదివారు. ఇంటర్ హైదరాబాద్‌లో, రాజేంద్రనగర్‌లోని అగ్రికల్చర్ యూనివర్సిటీలో ఎంఎస్సీ చేసి ఏవో ఉద్యోగం సాధించారు.

కులకచర్ల: కులకచర్లకు చెందిన తుప్పలి మౌనిక జిల్లా స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ అధికారిగా.. తిరుమలాపూర్‌కు చెందిన మారుతియాదవ్ మున్సిపల్ అధికారిగా గురువారం ఉత్తర్వులు అందుకున్నారు.

మహేశ్వరం: గ్రూప్1లో 378వ ర్యాంక్‌తో తుమ్మలూరుకు చెందిన జయకృష్ణ అసిస్టెంట్ ట్రెజరీ అధికారి (ఏటీవో)గా ఉద్యోగం సాధించాడు. ఈ సందర్భంగా జయకృష్ణ మాట్లాడుతూ.. ఎప్పటికైనా సివిల్స్ సాధించి కలెక్టర్ కావాలన్నదే తమ ఆశయం అన్నారు.

కోట్‌పల్లి: మోత్కుపల్లికి చెందిన కెరెల్లి సస్యరెడ్డి గ్రూప్1లో 347వ ర్యాంక్ సాధించింది. తండ్రి వెంకట్‌రెడ్డి ప్రోత్సాహంతో మొదటి అటెంప్ట్‌లోనే 462.5 మార్కులు సాధించింది. సస్యరెడ్డిని ప్రభుత్వం కమర్షియల్ ట్యాక్స్ ఆఫీసర్‌గా నియమించింది. సస్య విద్యాభ్యాసం హైదరాబాద్, బెంగళూరు, ఢిల్లీ నగరాల్లో సాగింది.



ధనసిరి దివ్య

మర్పల్లి: తుమ్మలపల్లికి చెందిన ధనసిరి దివ్య అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ ఉద్యోగం సాధించారు. ఆమె తల్లి రాణి గృహిణి. తండ్రి ప్రకాశ్ బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనే లక్ష్యంగా ఎంవీ ఫౌండేషన్ ద్వారా సేవలందిస్తున్నారు. దివ్య పాఠశాల విద్య లింగంపల్లి జ్యోతినగర్‌లో, ఇంటర్ హైదరాబాద్‌లో పూర్తి చేశారు. కోఠి మహిళా కాలేజీలో బీఎస్సీ(ఎంపీసీ) చేశారు. తొలిసారి గ్రూప్స్‌లో ఇంటర్వ్యూ వరకు వెళ్లారు. సీడీపీవో పరీక్షలో ఉద్యోగానికి ఎంపికయ్యారు. గ్రూప్-1లో 230వ ర్యాంక్‌తో అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్‌గా ఎంపికై గురువారం ఎక్సైజ్ కమిషనరేట్‌లో రిపోర్ట్ చేశారు.

మెడిసిన్ సీటు సాధించిన విద్యార్థినులు



సాయిదీపికకు స్వీటు తినిపిస్తున్న తల్లిదండ్రులు

ఆమనగల్లు/చౌడాపూర్, సెప్టెంబరు 25 (ఆంధ్రజ్యోతి): నీట్‌లో ప్రతిభ చూపిన ఇద్దరు విద్యార్థినులు మెడిసిన్‌లో సీటు సాధించారు. ఆమనగల్లుకు చెందిన పెరికేటి యాదయ్య-సుజాత దంపతుల కుమార్తె సాయిదీపిక సూర్యాపేట ప్రభుత్వ మెడికల్ కళాశాలలో ఎంబీబీఎస్ సీటు సాధించింది. గురువారం సాయిదీపికను ఆమనగల్లులో తల్లిదండ్రులతో పాటు స్థానికులు అభినందించారు. చౌడాపూర్ మండలం చాకల్‌పల్లికి చెందిన పటేల్ సుదర్శన్ కూతురు స్వప్న నీట్‌లో 434 మార్కులతో కన్వీనర్ కోటాలో సిద్దిపేట జిల్లాలోని ఆర్‌వీఎం మెడికల్ కాలేజీలో సీటు సాధించింది. రైతు కుటుంబానికి చెందిన స్వప్న ఎంబీబీఎస్ సీటు సాధించడం పట్ల గ్రామస్థులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

తెలంగాణకు జమ్మి చెట్టుతో ఉన్న బంధం విడదీయలేనిది

మహేశ్వరం, సెప్టెంబరు 25(ఆంధ్రజ్యోతి): తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీకలైన బతుకమ్మ, బోనాలకు ఎంత ప్రాధాన్యం ఉందో జమ్మిచెట్టుకు కూడా అంతే ప్రాముఖ్యత ఉందని మహేశ్వరం ఎమ్మెల్యే పి.సబితారెడ్డి అన్నారు. గురువారం తుక్కుగూడ మున్సిపాలిటీ రావిరాల జెన్నాయిగూడ లక్ష్మీనర్సింహస్వామి ఆలయ ప్రాంగణంలో జమ్మి మొక్కను నాటారు. ఆమె మాట్లాడుతూ.. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ నేతృత్వంలో పదేళ్ల సుభిక్షంగా ఉన్న రాష్ట్రం ఇప్పుడున్న కాంగ్రెస్ పాలనతో అభివృద్ధిలో వెనకపడిపోయిందన్నారు. తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలను కాంగ్రెస్ నాయకులు గాలికొదిలేశారన్నారు. తెలంగాణలో దసరా పండుగ వచ్చిందంటే పాలపిట్ట, జమ్మిచెట్టు తెలియని వారంటూ ఉండరన్నారు. ఎంతో కాలంగా కలుసుకోని వారిని కూడా దసరా రోజు జమ్మి ఆకులు కలుపుతాయన్నారు. అంతటి ప్రాముఖ్యం గల జమ్మి చెట్టును కాపాడుకోవాలన్నారు. కార్యక్రమంలో లక్ష్మయ్య, సప్పిడి రాజు, రత్నం, సురేష్, రాజు, రవి తదితరులు పాల్గొన్నారు.



ఆలయ ప్రాంగణంలో జమ్మి చెట్టును నాటుతున్న ఎమ్మెల్యే సబితారెడ్డి

పేదలకు మెరుగైన వైద్యం అందించాలి

● జిల్లా వైద్యాధికారి వెంకటేశ్వరరావు
● మెడికల్ ఆఫీసర్లు, స్టాఫ్ నర్సులకు నియామక పత్రాల అందజేత



నియామక పత్రాలను అందజేస్తున్న డీఎంహెచ్‌వో

రంగారెడ్డి అర్బన్, సెప్టెంబరు 25(ఆంధ్రజ్యోతి): జిల్లాలో ఖాళీగా ఉన్న బస్తీ దవాఖానాల్లో వైద్య సిబ్బంది పోస్టుల భర్తీకి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది. ఏడాది కాలపరిమితితో కాంట్రాక్టు పద్ధతిన పోస్టులను భర్తీ చేస్తుంది. 75 మెడికల్ ఆఫీసర్ల పోస్టులు మంజూరు కాగా ఇప్పటికే 68ఖాళీలను భర్తీచేశారు. గురువారం మరో ఏడు పోస్టులను ఫిలప్ చేశారు. వారికి నియామక పత్రాలను డీఎంహెచ్‌వో వెంకటేశ్వరరావు అందించారు. అలాగే 75 స్టాఫ్‌నర్స్ పోస్టులు మంజూరు కాగా 72 పోస్టులను గతంలో భర్తీ చేయగా మిగిలిన మూడు స్టాఫ్ నర్సులకు నియామక పత్రాలను అందించారు. డీఎంహెచ్‌వో మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన వైద్యం అందివ్వాలని సూచించారు. కార్యక్రమంలో జిల్లా పరిపాలన అధికారి మహమ్మద్ శఫియొద్దీన్, డీపీవో అక్రం, మాస్ మీడియా అధికారి శ్రీనివాస్, సిబ్బంది పాల్గొన్నారు.

బలహీనంగా ఉన్న పిల్లలకు పౌష్టికాహారం అందజేయాలి



పోషణ మాసం వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న అధికారులు

రంగారెడ్డి అర్బన్, సెప్టెంబరు 25 (ఆంధ్రజ్యోతి): గ్రామ స్థాయిలో పోషకాహార లోపంతో ఉన్న పిల్లలను గుర్తించి వారికి సరైన పోషకాహారాన్ని అందజేయాలని జిల్లా శిశుసంక్షేమాధికారి శ్రీలత అన్నారు. పోషణ మాసం-2025 సందర్భంగా గురువారం జిల్లా కలెక్టరేట్‌లో జిల్లా స్థాయి పోషణ మాసం కార్యక్రమంలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. పిల్లలకు అవసరమైన ఆరోగ్య పరీక్షలు, పోషకాహార సూచనలు, పరిశుభ్రమైన నీరు, టీకాలు, వైద్య సలహాలు అందించడం ద్వారా ఆరోగ్యవంతులగా మార్చేందుకు అవకాశముందని తెలిపారు. కార్యక్రమంలో అధికారులు పాల్గొన్నారు.

కేసీఆర్ వొస్తేనే తెలంగాణ తల్లి చేతిలోకి బతుకమ్మ

● మాజీ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్



బతుకమ్మ సంబరాల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే ఆనంద్

కోట్‌పల్లి, సెప్టెంబరు 25 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ తల్లి చేతిలోకి బతుకమ్మ రావాలంటే మళ్లీ కేసీఆర్ రావాలని మాజీ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్ అన్నారు. గురువారం మైటీ ఫంక్షన్ హాల్‌లో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు సుందరి అనిల్ ఆధ్వర్యంలో నిర్వహించిన బతుకమ్మ సంబరాల్లో పాల్గొన్నారు. ఆయన మహిళలతో కలిసి బతుకమ్మ ఆడారు. అనంతరం ఆనంద్ మాట్లాడుతూ.. బతుకమ్మ సంబరాల్లో పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు. బతుకమ్మ పండుగ మనసులని కలిపే వేదిక, సమాజాన్ని ఆధ్యాత్మికతతో నింపి ఆరోగ్యంగా ఉంచే ఒక ప్రక్రియన్నారు. పూలు, ఆకులతో, అలంకరించిన, వలయంలో తిరుగుతూ, చప్పట్లు కొడుతూ, పాటలు పాడుతూ ప్రకృతి దేవతను ఆరాధించడం అనేది ప్రకృతిలో ఒక భాగమే అని చెప్పే గొప్ప సంస్కృతి అన్నారు. తెలంగాణ ప్రజల సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ పండుగన్నారు. బతుకమ్మ పండుగకు ఇచ్చే చీరలకు ఇందిరమ్మ చీరలు అని పేరు పెట్టడం సరికాదన్నారు. కార్యక్రమం సర్పంచుల సంఘం మాజీ అధ్యక్షుడు వెంకటేష్, ప్యాక్స్ చెర్మన్ రాంచందర్‌రెడ్డి, నాయకులు కొండల్‌రెడ్డి, దశరథ్‌గౌడ్, ఉమాదేవి, లక్ష్మణ్, ప్రవీణ్, లక్ష్మి, మల్లారెడ్డి, అరుణ్, సంతు, నరేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

హంస వాహనంపై వేంకటేశుడు

వికారాబాద్: వికారాబాద్‌లోని వేంకటేశ్వర స్వామి ఆలయంలో శ్రీవారి రజతోత్సవ బ్రహోత్సవాలు గురువారం నాలుగో రోజు ఘనంగా నిర్వహించారు. బుధవారం రాత్రి జరిగిన వేడుకల్లో మాజీ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్ హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించగా ఆలయ అర్చకులు, నిర్వాహకులు ఆయనను సన్మానించారు. సాయంత్రం స్వామి వారిని హంస వాహనంపై ఊరేగించి ఊయల సేవ నిర్వహించారు. ఆలయ ధర్మకర్త లక్ష్మీనారాయణ, నిర్వాహకులు, భక్తులు పాల్గొన్నారు.

రైతులకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలి



మధుసూదన్‌రెడ్డితో పెదవేడు గ్రామస్తులు

షాబాద్, సెప్టెంబరు 25(ఆంధ్రజ్యోతి):పెదవేడలో సర్వే నంబర్ 147లో భూములు కోల్పోయిన రైతులకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని సర్పంచుల సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు గౌండ్ల శ్రీనివాస్‌గౌడ్ ఆధ్వర్యంలో గురువారం జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎలుగంటి మధుసూదన్ రెడ్డికి విన్నవించారు. దీనికి మధుసూదన్‌రెడ్డి స్పందిస్తూ.. అధికారులతో మాట్లాడి పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు యాదయ్య, గ్రామస్తులు భాస్కర్, ప్రదీప్‌గౌడ్, కృష్ణాగౌడ్, కుమార్, విష్ణు, నర్సింహులు తదితరులు పాల్గొన్నారు.

బాగా చదివి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలి



మాట్లాడుతున్న శ్రీనివాస్‌రావు

ఘట్‌కేసర్ రూరల్, సెప్టెంబరు 25 (ఆంధ్రజ్యోతి): విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలకు అధిరోహించాలని అనురాగ్ యూనివర్సిటీ అడ్మిషన్స్ డైరెక్టర్ మహిపతి శ్రీనివాస్‌రావు తెలిపారు. వెంకటాపూర్ అనురాగ్ యూనివర్సిటీలో గురువారం ఎంసీఏ ఫస్టియర్ విద్యార్థులకు ఓరియంటేషన్ ప్రోగ్రాం నిర్వహించారు. విద్యార్థులు మొదటి సంవత్సరం నుంచే కష్టపడి చదివితే అనుకున్న లక్ష్యాలను చేరుతారని తెలిపారు. కార్యక్రమంలో డీన్లు ముత్తారెడ్డి, నితిషా శర్మ, సుధీర్‌రెడ్డి, అధ్యాపకులు, విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

BOX OFFICE DESTRUCTOR



సుదర్శన్ 35 - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
7.20,11.00,2.30,6.00,9.45
దేవి 70 - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్ ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND
7.20,11.00,2.30,6.00,9.45
సంధ్య 70 - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్ ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND
7.20,11.00,2.30,6.00,9.30


విజయదశమి శుభాకాంక్షలతో
అక్టోబర్ 1న బ్రహ్మాండమైన విడుదల




ఎ.ఎం.బి సినిమాస్ - గచ్చిబౌలి
ఏషియన్ సత్యం - అమీర్‌పేట్
ఎఆర్‌టి సినిమాస్ - వనస్థలిపురం
లక్ష్మీకళ సినీప్లెడ్ - మూసాపేట్
GLOBAL CINEMAS RELEASE



లక్ష్మీకళ సినీప్లెడ్ - మూసాపేట్
11.30,2.45
లక్ష్మి 70 ఎంఎం ఎ/సి - శంషాబాద్
11.30,2.15,6.30,9.15





A STRONG MESSAGE FOR YOUNGSTERS AND PARENTS
సప్తగిరి 70 - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
11.00,2.00,6.00,9.00



మేకగూడ పీఏసీఎస్ సమావేశంలో మాట్లాడుతున్న చైర్‌పర్సన్ మంజులారెడ్డి

రైతులకు అండగా సొసైటీ బ్యాంకులు

» మేకగూడ సహకార సంఘం చైర్‌పర్సన్ మంజులారెడ్డి

నందిగామ, సెప్టెంబరు 25(ఆంధ్రజ్యోతి): రైతులకు అండగా ప్రాథమిక సహకార సంఘాల బ్యాంకులున్నాయని, వాటిని రైతులు సద్వినియోగం చేసుకోవాలని మేకగూడ ప్యాక్స్ చైర్‌పర్సన్ మంజులారెడ్డి అన్నారు. మేకగూడ పీఏసీఎస్‌లో గురువారం మంజులారెడ్డి అధ్యక్షతన మహాజన సభను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. తాము ఎల్లవేళలా రైతులకు అండగా ఉంటామని, అవసరమైన ఎరువులు, విత్తనాలు అందుబాటులో ఉంచుతున్నామని తెలిపారు. యూరియా కొరతను అధిగమించి రైతులకు అందజేసేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. మేకగూడ సొసైటీ ద్వారా ద్వారా ఇప్పటి వరకు రైతులకు రూ.13కోట్ల రుణాలు ఇచ్చామని మంజులారెడ్డి తెలిపారు. సొసైటీ 1.34కోట్ల లాభాల్లో ఉందని చెప్పారు. సహకార సంఘ వార్షిక లావాదేవీలను రైతులకు వివరించారు. రైతులకు రూ.50లక్షల విలువైన రుణాల చెక్కులను అందజేశారు. కార్యక్రమంలో వైస్‌చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, ప్యాక్స్ సీఈవోలు బాల్‌రాజ్, యాదయ్య, డైరెక్టర్లు యెన్నం బల్వంతరెడ్డి, అజయ్, శంకరయ్య, జంగయ్య, తౌర్య, యాదయ్య, యాదమ్మ తదితరులు పాల్గొన్నారు.

అలరించిన గాన లహరి



గాన కచేరి నిర్వహిస్తున్న సుబ్రహ్మణ్యం

ఆమనగల్లు, సెప్టెంబరు 25(ఆంధ్రజ్యోతి): ఆమనగల్లులోని భక్త మార్కండేయ ఆలయంలో గురువారం సంగీత విద్వాంసుడు, నంది అవార్డీ డాక్టర్ దీక్షితుల సుబ్రహ్మణ్యం నిర్వహించిన భక్త గాన లహరి ఆహూతులను అలరించింది. ప్రవచనాలు, భక్తి పాటలతో ఆలయ ప్రాంగణం మార్మోగింది. సుబ్రహ్మణ్యాన్ని ఆలయ నిర్వాహకులు సత్కరించి జ్ఞాపికలు అందజేశారు. కార్యక్రమంలో పద్మశాలి సంఘం అధ్యక్షుడు ఎంగిళి బాలకృష్ణ, నాయకులు అప్పం శ్రీను, శివలింగం, సత్యరాములు, రవి, మహేశ్, అలివేలు, దుర్గయ్య, గాజుల శ్రీను, మస్న గిరి, మురళీధర్, శ్రీధర్, రాఘవ, నారాయణ, వాసు, శివకుమార్, నిరంజన్, తిరపతయ్య, బద్రయ్య, జి.ప్రవీణ్, భాస్కర్, చంద్రయ్య, శంకర్, జగదీశ్, శివ పాల్గొన్నారు.

కీర్తి పురస్కార్ అవార్డు గ్రహీతకు సన్మానం



కవి చంద్రశేఖర్‌ను సన్మానిస్తున్న నిర్వాహకులు

తాండూరు, సెప్టెంబరు 25(ఆంధ్రజ్యోతి): హైదరాబాద్‌లోని సురవరం ప్రతాపరెడ్డి తెలుగు విశ్వవిద్యాలయంలో కీర్తి పురస్కారాన్ని అందుకున్న తాండూరుకు చెందిన ప్రముఖ కవి కోటం చంద్రశేఖర్‌ను పలు వేదికలు, సంస్థలు, ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో గురువారం ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డీ గాజుల బస్వరాజ్ , మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ విజయలక్ష్మి, రామకృష్ణ సేవా సమితి అధ్యక్షుడు బాలకృష్ణ, లయన్స్ క్లబ్ అధ్యక్షులు శరణప్ప, మణిపూసల రూపకర్త వడిచర్ల సత్యం, కవియిత్రి కళా వేదిక ఫౌండేషన్ అధ్యక్షుడు కేవీఎం వెంకట్ మాట్లాడారు. చంద్రశేఖర్ కవిత్వం సమాజానికి, ఆత్మీయతను మార్గదర్శకత్వాన్ని పంచుతోందని అన్నారు.

దేశ నిర్మాణమే ఆర్‌ఎస్‌ఎస్ లక్ష్యం



విజయదశమి ఉత్సవంలో మాట్లాడుతున్న శివశంకర్ జీ

ఆమనగల్లు, సెప్టెంబరు 25(ఆంధ్రజ్యోతి): వ్యక్తి నిర్మాణం ద్వారా దేశ నిర్మాణానికి పాటుపడడమే రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ లక్ష్యం అని ఆర్‌ఎస్‌ఎస్ ప్రాంతీయ సేవా ప్రముఖ్ శివశంకర్‌జీ అన్నారు. ఆర్‌ఎస్‌ఎస్ వందేళ్ల స్థాపనోత్సవాల్లో భాగంగా మంగళపల్లిలో గురువారం రాత్రి విజయదశమి ఉత్సవాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథి శివశంకర్‌జీ మాట్లాడారు. 1925లో ప్రారంభమైన ఆర్‌ఎస్‌ఎస్ నేడు విస్తృత శాఖలతో, హిందుత్వ ఆధార సంస్థలతో అనేక దేశాల్లో పని చేస్తోందన్నారు. సామాజిక సామరస్యత, కుటుంబ జీవన విలువలు, స్వ ఆధారిత జీవనం, పర్యావరణ పరిరక్షణ ప్రతీ ఒక్కరు పాటించాలన్నారు. కార్యక్రమంలో చుక్క ఆనంద్, ఖండ్ కార్యవాహ ఎరగమోని రామకృష్ణ, ముఖ్య శిక్షక్ రవేలు శ్రీనివాస్, వరికుప్పల శ్రీనివాస్, రాఘవేందర్, శ్రీశైలం, శివ, మహేశ్ తదితరులు పాల్గొన్నారు.

CHANGE OF NAME

★ జి. రవి ఆంథోని తండ్రి గోపాల్, వయస్సు 49 సం॥ నివాసం: ఇ.నం. 4-59/22/102, గోగ్రీన్ అర్చిడ్ అపార్ట్‌మెంట్, తూంకుంట, మేడ్చల్ -మల్కాజిగిరి జిల్లా. అయితే 17.09.2025న ఆంధ్రజ్యోతి జిల్లా వార్తల్లో నా పేరు మార్పు గురించి ప్రకటన వేయడం జరిగింది. కానీ ఈ ప్రకటన ద్వారా ఎవరు అభ్యంతరాలు తెలియపర్చలేదు. కావున నా పేరు **గోపాల్‌రవి** గా మార్చుకోవటం జరుగుచున్నది. AJH-198717

పాఠకులకు ముఖ్య గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ఇతరత్రా నమ్మించబడిన /క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.

మేనేజర్ - ఏడివిటి



ఆలయ కలశాన్ని ప్రతిష్ఠిస్తున్న మాజీ ఎమ్మెల్యే నర్సింహులు

భక్తిశ్రద్ధలతో హనుమాన్ విగ్రహ ప్రతిష్ఠాపన

షాద్‌నగర్ అర్బన్, సెప్టెంబరు 25(ఆంధ్రజ్యోతి): ఫరూఖ్‌నగర్ మండలం లింగారెడ్డిగూడలో నిర్మించిన ఆలయంలో హనుమాన్ విగ్రహాన్ని పునఃప్రతిష్ఠ చేశారు. మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సింహులు ఆధ్వర్యంలో మూడు రోజుల నుంచి పూజా కార్యక్రమాలను నిర్వహించి, గురువారం విగ్రహాన్ని ప్రతిష్ఠించారు. గర్భగుడిపై కలశ ప్రతిష్ఠ అనంతరం గర్భగుడిలో హనుమాన్ విగ్రహానికి ప్రాణ ప్రతిష్ఠ చేశారు. కార్యక్రమానికి మహబూబ్‌నగర్ ఎమ్మెల్సీ నాగరకుంట నవీన్‌కుమార్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే బిష్వ కిష్టయ్య, గ్రామస్తులు పాల్గొన్నారు.

జనాభా జాబితాను ప్రదర్శించాలి

» బీసీ, ఎస్సీ, ఎస్టీ ఐక్య వేదిక రాష్ట్ర అధ్యక్షుడు పల్నాటి నరేశ్

మహేశ్వరం, సెప్టెంబరు 25 (ఆంధ్రజ్యోతి) మండలంలోని అన్ని గ్రామాలలో బీసీ, ఎస్సీ, ఎస్టీ జనాభాకు సంబంధించిన జాబితాను ప్రదర్శించాలని ఐక్య వేదిక రాష్ట్ర అధ్యక్షుడు పల్నాటి నరేశ్ అన్నారు. ఈ సందర్భంగా ఎంపీడీవోకు వినతి పత్రం అందజేశారు. అనంతరం మాట్లాడుతూ జనాభా ప్రాతిపదికన కాకుండా కొందరు రాజకీయ పలుకుబడి ఉన్న నేతలకు అనుకూలంగా రిజర్వేషన్లు వెల్లడిస్తున్నారనే ప్రచారం జరుగుతుందని, అలా చేస్తే ఐక్య వేదిక ఆధ్వర్యంలో ఆందోళనలు చేయక తప్పదని హెచ్చరించారు. కార్యక్రమంలో వెంకటేష్, శ్రీకాంత్, సాయికిరణ్ పాల్గొన్నారు.



ఎంపీడీవోకు వినతిపత్రం ఇస్తున్న పల్నాటి నరేశ్

దశలవారీగా గ్రామాల అభివృద్ధి

» ఎమ్మెల్యే కాలె యాదయ్య

చేవెళ్ల, సెప్టెంబరు 25(ఆంధ్రజ్యోతి): గ్రామాల్లో నెలకొన్న సమస్యలను దశలవారీగా పరిష్కరించేందుకు ప్రభుత్వం నుంచి భారీగా నిధులు తీసుకొస్తానని ఎమ్మెల్యే కాలె యాదయ్య తెలిపారు. గురువారం మండల పరిధిలోని దేవరంపల్లి, నాన్‌చెర్వు, ఖానాపూర్, ఆలూర్, అంతారం, హస్తేపూర్ తల్లారం, కౌకుంట్ల, తంగడ్‌పల్లి, మడికట్టు, కమ్మెట, కిష్టాపూర్ తదితర గ్రామాల్లో హెచ్ఎండీఏ నిధులు రూ.3.85 కోట్లతో చేపట్టనున్న సీసీ రోడ్ల నిర్మాణం, వీధిలైట్ల ఏర్పాటుకు ఎమ్మెల్యే భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గతంలో ఎప్పుడూ ఇంత పెద్దమొత్తంలో నిధులు హెచ్ఎండీఏ నుంచి రాలేదన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలో గ్రామాల అభివృద్ధికి భారీగా నిధులు వస్తున్నాయన్నారు. కొత్తగా శంకుస్థాపన చేసిన పనులు త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో డీసీఎంఎస్ చైర్మన్ కృష్ణారెడ్డి, పీఏసీఎస్ చైర్మన్‌లు దేవర వెంకట్‌రెడ్డి, గోనే ప్రతాప్ రెడ్డి, నక్క బుచ్చిరెడ్డి, పీఆర్ డీఈ గణేశ్, ఏఈ ప్రభాకర్, మాజీ సర్పంచ్‌లు శైలజాఆగిరెడ్డి, డి. గోపాల్‌రెడ్డి, రాజశేఖర్, అనంతరాములుగౌడ్, పాండరీగౌడ్, సురేందర్, నర్సింలు, తులసీరాజు మార్కెట్ చైర్మన్ పెంటయ్యగౌడ్, వీరందర్‌రెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, పాండుయాదవ్, యాదిరెడ్డి, నరేందర్, మాణిక్యం, కార్తీక్‌రెడ్డి, నర్సింలు, కాలె శ్రీకాంత్ ఉన్నారు.



సీసీ రోడ్డుకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే యాదయ్య

ఇసుక అక్రమ రవాణాను అడ్డుకునేదెవరు?

» మహంతీపూర్ వాగు నుంచి జోరుగా తరలింపు

బొంరాస్‌పేట, సెప్టెంబరు 25(ఆంధ్రజ్యోతి): బొంరాస్‌పేట మండలం నుంచి ఇసుక అక్రమ రవాణా సాగుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదు. అధికారులను అడిగితే ప్రభుత్వ పనుల కోసం తరలిస్తున్నారని తప్పించుకుంటున్నారు. తహసీల్దార్‌ను అడిగితే ఎవరికీ అనుమతి ఇవ్వలేదని చెబుతున్నారు. మహంతీపూర్ వాగు నుంచి రోజూ పదుల సంఖ్యలో ట్రాక్టర్లలో ఇసుక తరలిస్తున్నారు.



మహంతీపూర్ వాగు నుంచి ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్లు

పోలీసులు, రెవెన్యూ అధికారులు నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తున్నారు. మహంతీపూర్ వాగులో గత సంవత్సరం నుంచి యథేచ్ఛగా ఇసుక రవాణా జరుగుతున్నా అధికారులు కన్నెత్తి చూడటం లేదు. గ్రామానికి నాలుగు కిలో మీటర్ల దూరంలో ఉన్న యాలాల్ మండలం నుంచి ఇసుక రవాణాను అరికట్టేందుకు పోలీసులు రాత్రిళ్లు దాడులు నిర్వహిస్తోంటే.. బొంరాస్‌పేట్ మండల పోలీసులు మాత్రం పట్టించుకోవడం లేదని రైతులు ఆరోపిస్తున్నారు. గురువారం మహంతీపూర్ నుంచి 15ట్రాక్టర్లతో రోజంతా ఇసుకను బొంరాస్‌పేట్ మీదుగా నాగిరెడ్డిపల్లి, కొడంగల్ వైపు తరలించినా అధికారులు పట్టించుకోకపోవడం గమనార్హం. ఈ విషయమై తహసీల్దార్ పద్మావతి స్పందిస్తూ.. ఇసుక రవాణాకు తాను ఎవరికీ అనుమతులు ఇవ్వలేదని తేల్చి చెప్పారు.



దీన్ దయాల్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న కొండా విశ్వేశ్వర్‌రెడ్డి

దీన్‌దయాల్ ఉపాధ్యాయ సేవలు చిరస్మరణీయం

» చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి

చేవెళ్ల, సెప్టెంబరు 25 (ఆంధ్రజ్యోతి) : భారతీయ జన సంఘ వ్యవస్థాపకులు దీన్ దయాల్ ఉపాధ్యాయ సేవలు చిరస్మరణీయమని చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి తెలిపారు. గురువారం చేవెళ్లలోని దీన్ దయాల్ ఉపాధ్యాయ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దీన్ దయాల్ ఉపాధ్యాయ చేసిన సేవలను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. దేశాభివృద్ధికి ఆయన చూపిన మార్గాన్ని అనుసరిస్తామని చెప్పారు. అనంతరం పుష్కరిణి వద్ద మొక్కలు నాటారు. కార్యక్రమంలో పార్టీ చేవెళ్ల మున్సిపల్ అధ్యక్షుడు అనంతరెడ్డి, నాయకులు డాక్టర్ మల్లారి వైభవ్‌రెడ్డి, కుంచం శ్రీనివాస్ గుప్తా, వెంకట్‌రాంరెడ్డి, శ్రీనివాస్, మధుకర్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, సత్యనారాయణ, కృష్ణరెడ్డి, ప్రవీణ్‌రెడ్డి, నాగరాజు, జయసింహరెడ్డి ఉన్నారు.

యాలాల ప్యాక్స్‌లో ఆడిట్

ఖర్చుపై చైర్‌పర్సన్, సీఈవోల స్టేట్‌మెంట్ రికార్డు

వారం రోజుల్లో కలెక్టర్‌కు నివేదిస్తామన్న విచారణాధికారులు

డబ్బు తీసుకొని పత్తాలేని కాంట్రాక్టర్‌పై పోలీసులకు చైర్మన్ ఫిర్యాదు

తాండూరు, సెప్టెంబరు25(ఆంధ్రజ్యోతి): యాలాల ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం రైస్ మిల్లు మిషనరీ కొనుగోలుకు కాంట్రాక్టర్‌కు అడ్వాన్స్ చెల్లింపు ఘటనపై విచారణ చేయాలని కలెక్టర్.. డీసీవోను ఆదేశించిన విషయం తెలిసిందే. ఈ వ్యవహారంపై ఆంధ్రజ్యోతిలో 'మిల్లు కట్టుకున్న బిల్లు' అనే శీర్షికన ఈ నెల 21న కథనం ప్రచురితమైంది. దీంతో సొసైటీకి చెందిన రైతులు కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. గురువారం జిల్లా సహకార అసిస్టెంట్ రిజిస్ట్రార్ కవిత, సీనియర్ ఇన్‌స్పెక్టర్ అజ్మల్ ఆడిట్ అధికారులుగా విచారణ జరిపారు. విచారణానంతరం చైర్మన్, సీఈవోల వివరణ తర్వాత నివేదిక డీసీవోకు అందజేస్తామని వారు తెలిపారు. విచారణకు వారం రోజులు పడుతుందని అభిప్రాయం వ్యక్తం చేశారు. మిషనరీ కొనుగోలుకు కాంట్రాక్టర్‌కు చెక్కుల చెల్లింపుల్లో ఏమైనా అవకతవకలు జరిగాయా? నిబంధనలు పాటించారా? అన్నదానిపై విచారణ చేస్తున్నామని తెలిపారు. అయితే సొసైటీ గోదాం నిర్మాణం, మిషనరీ కొనుగోళ్లకు సంబంధించి ఎప్పటికప్పుడు త్రీ మెన్ కమిటీ పరిశీలించాలి. ఈ కమిటీలో సొసైటీ చైర్‌పర్సన్, వైస్‌చైర్మన్, ఓ అధికారి సభ్యులు. చేసిన పనులపై వీరు ఇంజినీరింగ్ అధికారులకు నివేదిక ఇవ్వాలి. అధికారుల ఎంబీ రికార్డు అనంతరం డీజీఎం పరిశీలించి సొసైటీ తీర్మానం మేరకు బిల్లులు మంజూరు చేస్తారు. అయితే ఇక్కడంతా ఏకపక్షంగా జరిగింది. అడ్వాన్స్ తీసుకొని పత్తా లేని కాంట్రాక్టర్‌పై సొసైటీ చైర్మన్ సురేందర్‌రెడ్డి పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. కాగా ఇలాంటి ఘటనలే వికారాబాద్ జిల్లాలో వివిధ గోదాలం నిర్మాణాల్లో చోటుచేసుకున్నట్టు తెలుస్తోంది. యాలాలలో పరికరాల కొనుగోలుకు డీజీఎం కంపెనీ పేరిట రిలీజింగ్ ఆర్డర్లిస్తే.. సొసైటీ పాలకవర్గం మాత్రం కాంట్రాక్టర్‌కు వ్యక్తిగతంగా డబ్బులు చెల్లించడం విమర్శలకు తావిస్తోంది.



రైతులకు సంఘీభావం తెలుపుతున్న గూడూరు లక్ష్మీనర్సింహారెడ్డి

ప్రభుత్వం స్పందించే వరకూ పోరాటం

కడ్తాల్, సెప్టెంబరు 25(ఆంధ్రజ్యోతి): సాగు చేసుకుంటూ జీవనం పొందుతున్న పంట పొలాల మీదుగా నిర్మిస్తున్న 765హై టెన్షన్ విద్యుత్ టవర్ల నిర్మాణ పనులు నిలిపేసి, అలైన్మెంట్ మార్చే వరకు పోరాటాన్ని కొనసాగిస్తామని రైతులు అన్నారు. కడ్తాలలో హైటెన్షన్ లైన్ భూ నిర్వాసితులు చేపట్టిన రిలే నిరాహార దీక్షలు గురువారానికి 18వ రోజుకుచేరాయి. రైతులకు సర్పంచ్‌ల సంఘం రాష్ట్ర మాజీ అధ్యక్షుడు గూడూరు లక్ష్మీనర్సింహారెడ్డి, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు కడారి రామకృష్ణ, వివిధ పార్టీల నాయకులు సంఘీభావం తెలిపారు. నిర్వాసితులు, నాయకులు అభిషేక్‌రెడ్డి, పెంటారెడ్డి, పర్వత్‌కుమార్, వెంకటేశ్, శ్రీరాములు మాట్లాడుతూ.. నిబంధనలకు విరుద్ధంగా హైటెన్షన్‌లైన్ వేయడం అన్యాయమన్నారు. ప్రభుత్వం పేద రైతుల పొట్టకొట్టి పెట్టుబడిదారులకు భూమి అప్పగిస్తోందని వాపోయారు. ఈ కార్యక్రమంలో నాయకులు సీహెచ్.మహేశ్, గోరటి కృష్ణ, రాములుయాదవ్ పాల్గొన్నారు.

పైపుల పరిశ్రమపై దాడులు

» రూ.3లక్షల విలువైన ఉత్పత్తుల జప్తు



పాలిథిలిన్ పైపులతో బీఐఎస్ అధికారులు

హైదరాబాద్ సిటీ, సెప్టెంబరు 25(ఆంధ్రజ్యోతి): మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా ఘట్‌కేసార్ మండలం రాంపల్లిలోని పాలిథిలిన్ పైపుల పరిశ్రమపై గురువారం బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్(బీఐఎస్) హైదరాబాద్ శాఖ అధికారులు దాడులు నిర్వహించారు. బీఐఎస్ ధ్రువీకరణ పొందని పాలిథిలిన్ పైపులను గుర్తించారు. రూ.3లక్షల విలువైన 2,485 ఉత్పత్తులను సీజ్ చేశారు. ఐఎస్ఐ మార్క్ లేని, నకిలీ ఐఎస్ఐ ముద్ర ఉన్న ఉత్పత్తులను జప్తు చేశామని, వీటిలో 32, 40, 75ఎంఎం పైపులు ఇతర వస్తువులు ఉన్నాయని, జప్తు కేసు నమోదు చేశామని అధికారులు వెల్లడించారు. బీఐఎస్ హైదరాబాద్ శాఖాధిపతి పీవీ.శ్రీకాంత్ మాట్లాడుతూ.. బీఐఎస్ అనుమతి లేకుండా వస్తువుల తయారీ, విక్రయాలలు, నిల్వ చేసినా నేరం అని తెలిపారు. అలాంటి వారిపై కఠిన చర్యలు తప్పవని వెల్లడించారు. భారతీయ ప్రమాణాలపై ప్రతీ వినియోగదారుడు అవగాహన కలిగి ఉండాలని, బీఐఎస్ కేర్ యాప్ ద్వారా వస్తువుల నాణ్యత ప్రమాణాలను గుర్తించాలన్నారు. నకిలీలను గుర్తిస్తే అదే యాప్ ద్వారా ఫిర్యాదు చేయాలని కోరారు. ఈ దాడుల్లో బీఐఎస్ హైదరాబాద్ శాఖ డైరెక్టర్ సుజాత తమ్మడి, డిప్యూటీ డైరెక్టర్ కెవిన్, ఉద్యోగులు పాల్గొన్నారు.

నష్టాల్లోని సొసైటీని వృద్ధిలోకి తేవడం అభినందనీయం



శామీర్‌పేట సొసైటీని పరిశీలిస్తున్న అధికారులు, యూనివర్సిటీ విద్యార్థినులు

శామీర్‌పేట, సెప్టెంబరు 25(ఆంధ్రజ్యోతి): నష్టాల్లో ఉన్న రైతు సహకార సంఘాన్ని చైర్మన్, డైరెక్టర్లు కృషిచేసి అభివృద్ధి పథంలోకి తీసుకరావడం గొప్ప విషయం అని రాష్ట్ర, జిల్లా సహకార శాఖ అధికారులు, సహకార యూనియన్ అధికారులు, మహిళా వర్సిటీ విద్యార్థినులు అన్నారు. గురువారం శామీర్‌పేట ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాన్ని అధికారులు, హైదరాబాద్ కోఠిలోని చాకలి ఐలమ్మ మహిళా యూనివర్సిటీ విద్యార్థినులు సందర్శించారు. జిల్లా సహకారాధికారి వెంకట్‌రెడ్డి, సహకార యూనియన్ అధికారులు సురేఖవాణి, ప్రమీలరాణి, భార్గవి సొసైటీ పనితీరు బాగుందని కితాబిచ్చారు. సొసైటీ చైర్మన్ రామిడి మధుకర్‌రెడ్డి ఆధ్వర్యంలో డైరెక్టర్లు బాధ్యతగా పనిచేస్తూ నష్టాల్లో ఉన్న శామీర్‌పేట సొసైటీని రాష్ట్ర స్థాయిలో ఉత్తమ సొసైటీలో తీర్చిదిద్దారని ప్రశంసించారు. సంఘం ఆర్థిక లావాదేవీలు బాగున్నాయని కొనియాడారు. డైరెక్టర్ల సహకారంతో రైతులకు మెరుగైన సేవలందిస్తున్నామని చైర్మన్ వారికి వివరించారు. రైతులకు అవసరమైన మందులను, ఎరువులను, విత్తనాలను సరఫరా చేస్తున్నామని తెలిపారు.

మాజీ ఎమ్మెల్యే నరేందర్‌రెడ్డి అరెస్టు



మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డిని అరెస్టు చేస్తున్న పోలీసులు



దోమ పోలీస్‌స్టేషన్ వద్ద కొడంగల్, పరిగి మాజీ ఎమ్మెల్యేలు నరేందర్‌రెడ్డి, మహేశ్‌రెడ్డి, బీఆర్‌ఎస్ నాయకులు

కొడంగల్/దోమ/దుద్యాల/బొంరాస్‌పేట్/పూడూరు, సెప్టెంబరు 25(ఆంధ్రజ్యోతి): అభివృద్ధిలో భాగంగా తొలగించిన కూల్చివేతలకు నిరసనగా తలపెట్టిన నిరసనకు వెళ్తున్న కొడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి, బీఆర్‌ఎస్ నాయకులను పోలీసులు అరెస్టు చేశారు. కొడంగల్ అభివృద్ధిలో భాగంగా రోడ్డుకు ఇరువైపుల ఉన్న ప్రార్థన మందిరాలను తొలగించడంతో గురువారం తలపెట్టిన నిరసనకు నరేందర్‌రెడ్డి కోస్గి నుంచి దుద్యాల మీదుగా కొడంగల్‌కు వెళ్తున్న క్రమంలో దుద్యాల స్టేజీ వద్ద పోలీసులు అదుపులోకి తీసుకొని దోమ పీఎస్‌కు తరలించారు. ఈ విషయం తెలుసుకున్న పరిగి మాజీ ఎమ్మెల్యే మహేశ్‌రెడ్డి, పలువురు బీఆర్‌ఎస్ నాయకులు పోలీస్‌స్టేషన్‌కు చేరుకున్నారు. అక్కడి నుంచి పరిగి పోలీస్‌స్టేషన్‌కు అక్కడి నుంచి చన్‌గోముల్ పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. నాయకులను సాయంత్రం వరకు స్టేషన్‌లో ఉంచి వదిలిపెట్టారు. రోడ్డు విస్తరణలో చేపట్టిన కూల్చివేతలపై బీఆర్‌ఎస్ నిరసనకు పిలుపునివ్వడంతో పోలీసులు కొడంగల్, బొంరాస్‌పేట్, దౌల్తాబాద్, దుద్యాల మండలాల్లో బీఆర్‌ఎస్ నాయకులను ముందస్తు అరెస్టులు చేసి స్టేషన్లకు తరలించారు. నాయకులు మాట్లాడుతూ.. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ ఓటమి ఖాయమని, గ్యారెంటీలు అమలు చేయకుండా ప్రశ్నించిన వారిని అరెస్టులు చేయడం అప్రజాస్వామికం అన్నారు.

ప్రజాపాలనలో రైతులకు భరోసా

ప్రభుత్వ తోడ్పాటుతో పెరిగిన సాగు విస్తీర్ణం

ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

తలకొండపల్లి, సెప్టెంబరు 25(ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ ప్రజా పాలనలో రైతులకు అన్నివిధాలా భరోసా ఏర్పడిందని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి అన్నారు. ప్రభుత్వ తోడ్పాటుతో రైతులు కష్టాల తొలిగి రాష్ట్రంలో సాగు విస్తీర్ణం, పంటల దిగుబడి పెరిగిందని ఆయన పేర్కొన్నారు. తలకొండపల్లి పీఏసీఎస్ గోదాం వద్ద గురువారం రైతులకు 100 శాతం సబ్సిడీపై వేరుశనగ విత్తనాల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. 2250 క్వింటాళ్ల వేరుశనగ విత్తనాలను 2500 మంది రైతులకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మార్కెట్ చైర్‌పర్సన్ యాట గీతనర్సింహ్మ, వైస్‌చైర్మన్ గూడూరు భాస్కర్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ గట్ల కేశవరెడ్డి, కాంగ్రెస్ జిల్లా నాయకుడు కాసు శ్రీనివాస్‌రెడ్డి, మండల అధ్యక్షుడు డోకూరు ప్రభాకర్ రెడ్డి, ఏడీఏలు శోభారాణి, పద్మజ, ఏవో రేణుకచక్రవర్తి, యాట నర్సింహ్మ, మిట్టపల్లి అంజయ్య, డాక్టర్ శ్రీను, యాదయ్య, యాదగిరి, షాబొద్దీన్, జనార్దన్, శ్రీపాల్, నరేందర్, ఆరీఫ్, అజీజ్, మాజీ ఎంపీపీ ధనుంజయ్య, కిసాన్‌సెల్ రాష్ట్ర కార్యదర్శి మోహన్‌రెడ్డి, ఏఈవో శ్రీనివాస్‌గౌడ్ పాల్గొన్నారు.

పండుగలను శాంతియుతంగా జరుపుకోవాలి

ఆమనగల్లు : దసరా పండుగను ప్రజలంతా శాంతియుతంగా జరుపుకోవాలని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి కోరారు. జమ్మి, రావణాసురుడి వధ కార్యక్రమాల నేపథ్యంలో స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో తగిన ఏర్పాట్లు చేయాలని ఆయన ఆదేశించారు. ఆమనగల్లు మండల పరిషత్ కార్యాలయంలో గురువారం దసరా పండుగ ఏర్పాట్లపై అఖిల పక్షంతో శాంతి సమావేశం నిర్వహించారు. పండుగలను శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని ఎమ్మెల్యే సూచించారు. దసరా నేపథ్యంలో మున్సిపాలిటీ పరిధిలోని అన్ని వార్డులలో ప్రత్యేక లైట్లను ఏర్పాటు చేయాలని, అంతర్గత రోడ్లను శుభ్రం చేయాలని కమిషనర్ శంకర్‌నాయక్‌కు సూచించారు. కార్యక్రమంలో మార్కెట్ చైర్‌పర్సన్ యాట గీతనర్సింహ్మ, టీపీసీసీ సభ్యుడు ఆయిళ్ల శ్రీనివాస్‌గౌడ్, వైస్‌చైర్మన్ గూడూరు భాస్కర్ రెడ్డి,మాజీ మార్కెట్ వైస్ చైర్మన్ గగ్గరం కేశవులు, ఎంపీడీవో మాదురి, మున్సిపల్ కమీషనర్ శంకర్ నాయక్, ఎస్ఐ వెంకటేశ్, నాయకులు దుర్గయ్య, శ్రీకాంత్, నర్సింహ్మ, కృష్ణయాదవ్, చెన్నకేశవులు, లక్ష్మణ్, మండ్లీ రాములు, మానయ్య, జగన్, పత్యానాయక్, సాయిలు,శ్రీకాంత్, ఫరీద్, కాలే మల్లయ్య, అలీం, రామకృష్ణ, పత్యానాయక్, లక్ష్మణ్, వివిధ పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



వేరుశనగ విత్తనాలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

సిరిగిరిపేట్‌లో వికసిత్ భారత్

తాండూరు రూరల్, సెప్టెంబరు 25, (ఆంధ్రజ్యోతి): తాండూరు మండలం సిరిగిరిపేట్ గ్రామంలో గురువారం వికసిత్ భారత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ కార్యదర్శి కరుణాకర్‌రెడ్డి మాట్లాడుతూ కంపోస్టింగ్, చెత్త వేరు చేయడం, సేంద్రియ సాగు ప్రాముఖ్యతపై వివరించారు. యువత స్థిరమైన అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని సూచించారు. సేంద్రియ పద్ధతిలో వ్యవసాయం చేస్తున్న పదిమంది రైతులను అభినందించారు. అగ్రానమి శాస్త్రవేత్త డాక్టర్ సతీష్, రైతులు సిద్దప్ప, శ్రీధర్ పాల్గొన్నారు.

నేడు అధికారులకు శిక్షణ

తాండూరు రూరల్, సెప్టెంబరు 25, (ఆంధ్రజ్యోతి): స్థానిక సంస్థల ఎన్నికలపై శుక్రవారం ప్రొసీడింగ్ అధికారులకు శిక్షణ ఉంటుందని ఎంపీడీవో విశ్వప్రసాద్ పేర్కొన్నారు. సర్పంచ్‌ల ఎన్నికలకు సంబంధించి 347 మంది ప్రొసీడింగ్ అధికారులు, ఎంపీటీసీ ఎన్నిలకు 90 మంది ప్రొసీడింగ్ అధికారులకు శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. ప్రొసీడింగ్ అధికారులు శిక్షణకు తప్పక హాజరు కావాలని కోరారు.

పంటల వివరాలు నమోదు చేసుకోవాలి

తాండూరు రూరల్, సెప్టెంబరు 25(ఆంధ్రజ్యోతి): వానాకాలం సీజన్‌కు సంబంధించి రైతులు పంటల వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవాలని తాండూరు ఇన్‌చార్జి వ్యవసాయ శాఖ ఏడీ కొమురయ్య గురువారం ప్రకటనలో పేర్కొన్నారు. ఏఈవోలను సంప్రదించి ఆన్‌లైన్‌లో పంటల వివరాఎలలు తప్పనిసరిగా చేసుకోవాలన్నారు. లేనిపక్షంలో పంట ఉత్పత్తులను అమ్ముకునే సమయంలో ఇబ్బంది పడాల్సి వస్తుందన్నారు.

నగదు రహిత లావాదేవీలపై శిక్షణ

కోట్‌పల్లి, సెప్టెంబరు 25 (ఆంధ్రజ్యోతి): నగదు రహిత లావాదేవీల పై మహిళా సంఘాల సభ్యులకు శిక్షణ ఇచ్చినట్లు ఏపీఎం సురేష్ తెలిపారు. గురువారం మండల పరిధిలోని ఇందోల్ గ్రామంలో నగదు రహిత లావాదేవీలపై మహిళా సంఘం సభ్యులకు, గ్రామ సంఘం ఈసీ సభ్యులకు, బుక్ కీపర్స్‌కు శిక్షణ పొందిన సీఆర్పీలు అనసూయ, ప్రమీల శిక్షణ ఇచ్చినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వీవోఏలు వసంత, సీసీ హనుమంత్‌రెడ్డి పాల్గొన్నారు.

స్వదేశీ జాగరణ్ మంచ్ పరిగి కన్వీనర్‌గా శ్రీశైలం



స్వదేశీ జాగరణ్ మంచ్ కార్యవర్గ సభ్యులు

పరిగి, సెప్టెంబరు 25(ఆంధ్రజ్యోతి): స్వదేశీ జాగరణ్ మంచ్ పరిగి పట్టణ కార్యవర్గాన్ని గురువారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. పట్టణ కన్వీనర్‌గా దోమ శ్రీశైలం, కోకన్వీనర్లుగా టి.శ్రీనివాస్, గొల్ల శ్రీనివాస్, మహిళా పట్టణ కన్వీనర్‌గా జి.అనూష, కోకన్వీనర్‌గా కావలి లక్ష్మి పట్టణ మహిళా ప్రముఖ్‌గా మఠం అన్నపూర్ణ, సహప్రముఖ్‌గా పుణ్యవతి, ప్రచారప్రముఖ్‌గా పి.బాబయ్యలు ఎన్నికయ్యాయరు. ఈ ఎన్నిక కార్యవర్గంలో ఆర్ఎస్ఎస్ విద్యార్థి విభాగం కన్వీనర్ వి.శ్రీశైలం, నాయకులు ప్రభాకర్‌రెడ్డి, కృష్ణ, ముకుంద నాగేశ్వర్ తదితరులు ఉన్నారు.

విద్యార్థులే భవిష్యత్ నేతలు

శామీర్‌పేట, సెప్టెంబరు 25 (ఆంధ్రజ్యోతి): విద్యార్థులే దేశ భవిష్యత్ నాయకులని మేజర్ జనరల్ బోలిన వెంకటరావు అన్నారు. గురువారం తూంకుంటలోని విశ్వవిశ్వాని కళాశాలలో విశ్వవిశ్వాని డైరెక్టర్, ప్రిన్సిపల్ ఆచార్య శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఎంబీఏ బ్యాంచ్ 2025-27 కోసం ఇండక్షన్ ప్రోగ్రామ్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మేజర్ జనరల్ హాజరై మాట్లాడారు. ప్రతి విద్యార్థి వారి హక్కులతోపాటు బాధ్యతలు తెలుసుకున్నప్పుడే దేశం అభివృద్ధి చెందుతుందన్నారు. గౌరవ అతిథి ప్రొఫెసర్ డాక్టర్ మోహన్ ఎస్ రావు, కళాశాల అధ్యక్షుడు వెంకటేశ్వర్‌రావు, కోశాధికారి శ్రీరామకృష్ణ, బిజినెస్ స్కూల్ ప్రిన్సిపాల్ డాక్టర్ మధన్‌మోహన్, మేనేజ్‌మెంట్ ప్రిన్సిపాల్ శ్రీకాంత్ పాల్గొన్నారు.

హైవేపై గుంతల పూడ్చివేత

పూడూరు, సెప్టెంబర్ 25(ఆంధ్రజ్యోతి): బీజాపూర్ జాతీయ రహదారిపై పడిన గుంతలను దేవనోనిగూడెంకు చెందిన చిన్న నారాయణ తన సొంత డబ్బులతో పూడ్చివేయించారు. పూడూరు మండలం బీజాపూర్ జాతీయ రహదారిపై సోమన్‌గుర్తి గేటు సమీపంలో వర్షానికి గుంతలు పడటంతో వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. గుర్తించిన చిన్న నారాయణ సొంత ఖర్చులతో గుంతలు పూడ్చివేయించాడు. ఇప్పటికైనా అధికారులు రోడ్డుపై పడిన గుంతలకు మరమ్మతులు చేయించాలని కోరారు.

రైతులకు పంట నష్ట పరిహారం అందించాలి

కొడంగల్, సెప్టెంబరు 26 (ఆంధ్రజ్యోతి): వర్షాలకు పంటలు నష్టపోయిన రైతులకు ప్రభుత్వం వెంటనే పరిహారం అందించాలని రైతు సంఘం జిల్లా కార్యదర్శి సురేశ్‌కుమార్ గురువారం ప్రకటనలో కోరారు. రైతులు ఆరుగాలం కష్టించి పండించిన పంటలు ఇటీవల కురిసిన భారీ వర్షాలకు దెబ్బతినడంతో రైతులు ఆందోళన చెందుతున్నారన్నారు. వ్యవసాయ అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిహారం అందించాలని కోరారు.

కొత్త కిక్కు!



(ఐదో పేజీ తరువాయి)

ఉన్నాయి. లైసెన్సుదారులు వార్షిక ఎక్సైజ్ లైసెన్సు ఫీజును ప్రతి ఏడాదిలో ఆరు వాయిదాల్లో చెల్లించాల్సి ఉంటుంది. మొత్తం లైసెన్స్ ఫీజులో 25 శాతానికి బ్యాంకు గ్యారెంటీ ఇవ్వాల్సి ఉంటుంది.

రిజర్వు చేసిన మద్యం దుకాణాలివే..

రిజర్వు కేటగిరీలకు సంబంధించిన మద్యం దుకాణాలను గురువారం కలెక్టరేట్‌లో నిర్వహించిన లక్కీ డ్రాలో కలెక్టర్ ప్రతీక్‌జైన్ ఎంపిక చేశారు. జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారి విజయభాస్కర్ ఆధ్వర్యంలో జరిగిన డ్రా ప్రక్రియ అదనపు కలెక్టర్ లింగ్యానాయక్, డీటీడబ్ల్యువో కమలాకర్‌రెడ్డి, బీసీడబ్ల్యూవో మాధవరెడ్డి సమక్షంలో కొనసాగింది. ఎస్సీలకు తాండూరు సర్కిల్ పరిధిలో 5, పరిగి సర్కిల్ పరిధిలో 3, వికారాబాద్ సర్కిల్ పరిధిలో ఒక మద్యం దుకాణం రిజర్వు చేశారు. ఎస్టీలకు పరిగి, మోమిన్‌పేట సర్కిళ్ల పరిధిలో ఒక్కో దుకాణం కేటాయించారు. బీసీ(గౌడ్)లకు వికారాబాద్ సర్కిల్ పరిధిలో 2, తాండూరు సర్కిల్ పరిధిలో 2 , కొడంగల్ సర్కిల్ పరిధిలో 2 మద్యం దుకాణాలు రిజర్వు చేశారు. జిల్లాలో 59 మద్యం దుకాణాల్లో 17 దుకాణాలకు ఆయా వర్గాల వారు దరఖాస్తు చేసుకునే అవకాశం ఉండగా, మిగతా 42 దుకాణాలకు అన్ని వర్గాల వారు దరఖాస్తు చేసుకోవచ్చు.

21 ఏళ్లు నిండి ఉండాలి

దరఖాస్తుదారుల వయస్సు కనీసం 21వ సంవత్సరాలు నిండి ఉండాలి. ఇంతకు ముందు ఎక్సైజ్ కేసులు నమోదైనా, జైలు శిక్ష పొందిన వారు దరఖాస్తు చేసుకునేందుకు అనర్హులు. రిజర్వు కేటగిరిల్లో దరఖాస్తు చేసుకునే వారు తప్పనిసరిగా ప్రభుత్వం జారీ చేసిన కుల ధ్రువీకరణ పత్రం జతపరచాల్సి ఉంటుంది. దరఖాస్తుదారులు 3 పాస్‌పోర్ట్ సైజ్ ఫొటోలు, ఆధార్ కార్డు, పాన్ కార్డుతో పాటు రిజర్వు కేటగిరికి చెందిన వారైతే రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన కుల ధ్రువీకరణ పత్రం దరఖాస్తు పత్రం వెంట జతపరచాల్సి ఉంటుంది.

మేడ్చల్‌లో 37 దుకాణాలు రిజర్వ్‌డ్

మేడ్చల్ -మల్కాజిగిరి జిల్లాలో మొత్తం 206 మద్యం దుకాణాల్లో 37 దుకాణాలు రిజర్వ్‌డ్ కాగా, 169 అన్ రిజర్వుడ్‌గా ఉన్నాయి. మేడ్చల్ సర్కిల్‌లో 118 దుకాణాలు ఉండగా, వాటిలో 101 అన్ రిజర్వుడ్, ఎస్సీలకు 5, ఎస్టీలకు ఒకటి, గౌడ్‌లకు 11 దుకాణాలు రిజర్వు చేశారు. మల్కాజ్‌గిరి సర్కిల్‌లో 88 దుకాణాలు ఉండగా, వాటిలో 68 అన్ రిజర్వుడ్, ఎస్సీలకు 12, ఎస్టీలకు ఒకటి, గౌడ్‌లకు 12 దుకాణాల చొప్పున రిజర్వు చేశారు. మేడ్చల్ కలెక్టరేట్‌లో గురువారం నిర్వహించిన డ్రాలో కలెక్టర్ మను చౌదరి రిజర్వు వర్గాలకు కేటాయించిన మద్యం దుకాణాలను ఎంపిక చేశారు. జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా వెనకబడిన, గిరిజన సంక్షేమ, ఎస్సీ అభివృద్ధి శాఖల అధికారులు పాల్గొన్నారు.

కనులపండువగా బ్రహ్మోత్సవాలు



వికారాబాద్, సెప్టెంబర్ 25 (ఆంధ్రజ్యోతి): దసరా నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఆలంపల్లి శ్రీ అనంతపద్మనాభ స్వామి దేవాలయంలో బ్రహ్మోత్సవాలు కనుల పండువగా సాగుతున్నాయి. నిత్య వాహన పూజలో భాగంగా గురువారం స్వామి వారిని శేష వాహనంపై ఊరేగించారు. దేవాలయ పరిసరాలలు, గ్రామ పుర వీధుల నుంచి స్వామి వారిని ఊరేగించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ ప్రధాన పూజారి పద్మనాభం, కార్య నిర్వాహణాధికారి నరేందర్ ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహిస్తున్నారు. కాగా, కార్యక్రమంలో పట్టణ ప్రముఖులు, గ్రామ పెద్దలు, భక్తులు పాల్గొన్నారు.

దీర్ఘకాలిక సెలవుపై ఎంపీడీవో!

బషీరాబాద్, సెప్టెంబరు 25 (ఆంధ్రజ్యోతి): సార్.. నేను పలు సమస్యలతో బాధపడుతున్నా.. ఎంపీడీవో విధులు నిర్వహించడం నా వల్ల కావడం లేదు. నేనున్న పరిస్థితుల్లో విధులు నిర్వహించలేనంటూ బషీరాబాద్ ఎంపీడీవో తిరుమలస్వామి కలెక్టర్‌కు మొరపెట్టుకుని దీర్ఘకాలిక సెలవుపై వెళ్లినట్లు తెలిసింది. బుధవారం వికారాబాద్ కలెక్టరేట్‌కు వచ్చిన ఎంపీడీవో అదనపు కలెక్టర్ సుధీర్‌ను కలిసి తన సమస్యలపై మొరపెట్టుకున్నట్లు సమాచారం. ఆరోగ్యం సహకరించడం లేదని వాపోయినట్లు తెలిసింది. రిజర్వేషన్ల ప్రక్రియ పూర్తి చేసేందుకు ఎంపీడీవోలు నాలుగు రోజులు కలెక్టరేట్‌కు రాగా ఆ సమయంలోనూ ఆయన తన విధుల పట్ల ఉదాసీనంగా వ్యవహరించినట్లు తెలుస్తోంది. ఈ విషయం కలెక్టర్ వరకు చేరడంతో ఆయన ఎంపీడీవో తిరుమలస్వామి వ్యవహార శైలిపై ఆరా తీసినట్లు సమాచారం. మూడు నెలలపాటు దీర్ఘకాలిక సెలవుపై వెళ్లడానికి అనుమతి ఇవ్వాలని కోరుతూ తిరుమలస్వామి దరఖాస్తు అందజేసి వెళ్లిపోయినట్లు చర్చ కొనసాగుతోంది. ఎంపీడీవో ఇన్‌చార్జి బాధ్యతలను త్వరలో మరొకరికి అప్పగించనున్నట్లు తెలిసింది.

ఓయో నిర్వాహకులపై చర్యలు తీసుకోవాలి

ఘట్‌కేసర్, సెప్టెంబరు 25(ఆంధ్రజ్యోతి): నిబంధనలకు విరుద్ధంగా ఓయో నిర్వహిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని పోచారం మున్సిపాలిటీ పరిధిలోని భరత్‌నగర్ కాలనీవాసులు డిమాండ్ చేశారు. సంస్కృతి టౌన్‌షిప్ సమీపంలోని గేటెడ్ కమ్యూనిటీలో రెండు రెసిడెన్షియల్‌లో ఒక భవనాన్ని కుటుంబాలకు అద్దెకివ్వగా, మరో భవనాన్ని వాణిజ్య కార్యకలాపాలకు వినియోగిస్తున్నారు. అందులో ఆరు నెలల కోసం హాస్టల్ నిర్వహణకు అద్దెకు తీసుకొని ప్రస్తుతం ఓయో ఏర్పాటు చేసి ఇబ్బందులకు గురిచేస్తున్నారని కాలనీవాసులు ఆరోపించారు. గేటెడ్ కమ్యూనిటీలో కుటుంబాల మధ్య ఓయో నిర్వహించడం సరైంది కాదని, నిర్వాహకులపై చర్యలు తీసుకోవాలని పోలీసులకు, మున్సిపల్ కార్యాలయంలో ఫిర్యాదు చేశారు.

కొడంగల్ బీఆర్ఎస్ నాయకుల అరెస్ట్

పరిగి, సెప్టెంబరు 25(ఆంధ్రజ్యోతి): కొడంగల్ అభివృద్ధిలో భాగంగా మతపరమైన నిర్మాణాల కూల్చివేతలపై బీఆర్ఎస్ ఇచ్చిన పిలుపుతో కొడంగల్‌లో బీఆర్ఎస్ నాయకులను అరెస్ట్ చేసి పరిగి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. మైనార్టీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ ఇంతియాజ్‌ఇసాక్, మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ రామకృష్ణతోపాటు పలువురు నాయకులను పరిగి పోలీసుల కస్టడీలో ఉంచారు. వీరికి పరిగి బీఆర్ఎస్ నాయకులు మద్దతుగా నిలిచారు. మాజీ జెడ్పీ కోఆప్షన్ సభ్యుడు మీర్‌మహమూద్‌అలీ, మాజీ ఏఎంసీ చైర్మన్ సురేందర్ తదితరులు ఉన్నారు.

కేజీ గంజాయి పట్టివేత



పోలీసుల అదుపులో ఖాసీం పటేల్

తాండూరు రూరల్, సెప్టెంబరు 25, (ఆంధ్రజ్యోతి): ఎండు గంజాయి తరలిస్తున్న వ్యక్తిని వికారాబాద్ టాస్క్‌ఫోర్స్ పోలీసులు పట్టుకున్నారు. కర్ణాటక రాష్ట్రం కలబురిగి జిల్లా సేడంకు చెందిన ఖాసీం పటేల్(ఖాసీం) తాండూరుకు గంజాయిని రవాణా చేస్తున్నాడని జిల్లా టాస్క్‌ఫోర్స్ పోలీసులకు సమాచారం అందింది. సమాచారం అందుకున్న ఎస్పీ నారాయణరెడ్డి ఆదేశాల మేరకు జిల్లా టాస్క్‌ఫోర్స్ సీఐ అన్వర్‌పాషా బృందం కర్ణాటక నుంచి రైల్లో గంజాయిని తరలిస్తుండగా ఖాసీంను పట్టుకున్నారు. అతనివద్ద 1,100 గ్రాముల ఎండు గంజాయిని గుర్తించారు. నిందితున్ని విచారణ నిమిత్తం తాండూరు పట్టణ పోలీసులకు అప్పగించారు. ఈ మేరకు నిందితడిపై రెండు సెక్షన్ల కింద తాండూరు పోలీసు స్టేషన్‌లో కేసు నమోదు చేసినట్లు ఎస్పీ ఒక ప్రకటనలో తెలిపారు. గంజాయి రవాణా వెనుక ఎవరి హస్తం ఉందనేదానిపై విచారణ జరుపుతున్నట్లు పేర్కొన్నారు. మత్తు పదార్థాల రవాణా, విక్రయం నేరమని పేర్కొన్నారు.

అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించాలి



పోలీస్‌స్టేషన్‌లో అంగన్‌వాడీ టీచర్లు

శామీర్‌పేట, సెప్టెంబరు 25(ఆంధ్రజ్యోతి): ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న అంగన్‌వాడీ టీచర్లు, హెల్పర్ల సమస్యలను పరిష్కరించాలని తెలంగాణ అంగన్‌వాడీ టీచర్స్, హెల్పర్స్ సీఐటీయూ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు సునీత డిమాండ్ చేశారు. గురువారం చలో సెక్రటేరియట్ పిలుపు మేరకు వెళ్లనున్న శామీర్‌పేట, మూడుచింతలపల్లి మండలాల అంగన్‌వాడీ టీచర్స్, హెల్పర్లను శామీర్‌పేట పోలీసులు ముందస్తు అరెస్ట్ చేశారు. కనీస వేతనం రూ.18 వేలు ఇవ్వాలని, పీఎఫ్ లను అమలు చేయాలని డిమాండ్ చేశారు.

ఆర్థికసాయం అందజేత



ఆర్థికసాయం అందజేస్తున్న సభ్యులు

పూడూరు, సెప్టెంబరు 25, (ఆంధ్రజ్యోతి): పీఆర్టీయూటీఎస్ జిల్లా మీడియా కన్వీనర్ సున్నగంటి రాజు కుటుంబానికి పీఆర్టీయూటీఎస్ ఆధ్వర్యంలో ఆర్థికసాయం అందజేశారు. రాజు క్యాన్సర్‌తో బాధపడుతూ ఈనెల 4న మృతి చెందాడు. ఈ సందర్భంగా పీఆర్టీయూటీఎస్ క్రియాశీల సభ్యత్వం ఇన్సూరెన్స్ రూ.1లక్ష, పూడూరు మండల ఉపాధ్యాయులు రూ.1లక్ష, మూడిపల్లి యూపీఎస్ ఉపాధ్యాయులు రూ.50 వేలు, విద్యాభారతి చారిటీ ట్రస్ట్ రూ.10 వేలు, మొత్తం రూ.2లక్షల 60వేలు ఆయన కుటుంబానికి అందజేశారు. కార్యక్రమంలో పీఆర్టీయూటీఎస్ జిల్లా అధ్యక్షుడు చంద్ర శేఖర్, ప్రధాన కార్యదర్శి అమర్‌నాథ్, మండల అధ్యక్షుడు వెన్న శివకుమార్ పాల్గొన్నారు.

లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ

చౌడాపూర్, సెప్టెంబరు 25 (ఆంధ్రజ్యోతి): మండలంలోని పురుసంపల్లి గ్రామానికి చెందిన మహేశ్‌కు రూ.60వేలు, శేఖర్‌రెడ్డికి రూ.12వేల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను గురువారం కాంగ్రెస్ మండల అధ్యక్షుడు అశోక్‌కుమార్ అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదలకు సీఎంఆర్ఎఫ్ వరమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈవో వంశీ, నాయకులు దామోదర్‌రెడ్డి, కృష్ణారెడ్డి, చెన్నయ్య, యాదయ్య, జంగయ్య, ఇందిరమ్మ కమిటీ సభ్యులు ఆంజనేయులు, రాంచంద్రి, రాములు తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా బతుకమ్మ వేడుకలు



తాండూరు శాలివాహన డిగ్రీ కళాశాలలో బతుకమ్మకు పూజలు చేస్తున్న కళాశాల ప్రతినిధులు, విద్యార్థినులు

తాండూరు/మోమిన్‌పేట్, సెప్టెంబరు 25 (ఆంధ్రజ్యోతి): తాండూరులోని శాలివాహన డిగ్రీ కళాశాలలో గురువారం కరస్పాండెంట్ మోమూల మాణిక్యం ఆధ్వర్యంలో విద్యార్థినులు బతుకమ్మ ఆటపాటలతో సందడి చేశారు. కార్యక్రమంలో తాండూరు ఎస్ఐ పుష్పలత, కళాశాల డైరెక్టర్లు కటకం వీరేందర్, నాగారం మల్లేశం, ప్రిన్సిపాల్ శరత్‌చంద్ర, సిద్ధిలింగయ్యస్వామి పాల్గొన్నారు. అలాగే మున్సిపల్ మాజీ చైర్మన్ కొత్రిక విజయలక్ష్మి ఆధ్వర్యంలో భాష్యం కళాశాలలో బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో కళాశాల చైర్మన్ అనురాధ రమేష్, ప్రిన్సిపాల్ సోమనాథ్, తదితరులు పాల్గొన్నారు. ఆకట్టుకున్న బతుకమ్మలకు బహుమతులు అందజేశారు. అలాగే మోమిన్‌పేట్ మండలంలోని ఎన్కతల గ్రామ పంచాయతీ ఆవరణలో ఎంపీడీవో విజయలక్ష్మి ఆధ్వర్యంలో పంచాయతీ సిబ్బంది, అంగన్‌వాడీ, ఆశ కార్యకర్తలు బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీవో యాదగిరి, పంచాయతీ కార్యదర్శి నర్సిములు, సిబ్బంది నాగరాజు పాల్గొన్నారు.

స్వచ్ఛతపై అవగాహన కల్పించాలి



మోమిన్‌పేట్: ప్రతిజ్ఞ చేయిస్తున్న సొసైటీ చైర్మన్ విష్ణువర్ధన్‌రెడ్డి

మోమిన్‌పేట్, సెప్టెంబరు 26 (ఆంధ్రజ్యోతి): స్వచ్ఛతపై ప్రజలకు అవగాహన కల్పించాలని మోమిన్‌పేట్ సొసైటీ చైర్మన్ బండ విష్ణువర్ధన్‌రెడ్డి అన్నారు. గురువారం మోమిన్‌పేట్ మండలంలోని టేకులపల్లి రైతు వేదికలో స్వచ్ఛతపై ప్రజలతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతీ ఒక్కరు స్వచ్ఛ తెలంగాణే ధ్యేయంగా కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. టేకులపల్లి గ్రామం వంద శాతం స్వచ్ఛత సాధించాలన్నారు. తడి, పొడి చెత్తను చెత్త సేకరణ వాహనాల్లో వేయాలన్నారు. ఎవరైనా చెత్తను బయట వేస్తే జరిమానా విధిస్తామన్నారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి మాధవి, సిబ్బంది నర్సిములు, అంగన్‌వాడీలు, ఆశ కార్యకర్తలు, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

కీసర రూరల్: పరిసరాల పరిశుభ్రతలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని నాగారం మున్సిపల్ కమిషనర్ భాస్కర్‌రెడ్డి అన్నారు. గురువారం నాగారం మున్సిపాలిటీ పరిధిలోని డబుల్ బెడ్ రూం ఇళ్ల సముదాయం వద్ద స్వచ్ఛ సర్వేక్షణ్ నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానికులతో కలిసి పరిసరాల్లో పేరుకుపోయిన చెత్తను తొలగించి శుభ్రం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారి డీఈఈ సంతోష్, వార్డు ఆఫీసర్లు, బిల్ కలెక్టర్లు, తదితరులు పాల్గొన్నారు.

కీసర: మన చుట్టూ ఉన్న పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని దమ్మాయిగూడ మున్సిపల్ కమిషనర్ వెంకట్‌రెడ్డి అన్నారు. స్వచ్ఛతాహీ సేవ కార్యక్రమంలో భాగంగా గురువారం దమ్మాయిగూడ మున్సిపల్ పరిధిలోని కీసర, తిమ్మాయిపల్లి గ్రామాల్లో చెత్తా, చెదారం ఊడ్చి పిచ్చి మొక్కలను తొలగించారు. కార్యక్రమంలో అధికారులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

శామీర్‌పేట: శామీర్‌పేట పెద్ద చెరువులో తూంకుంట మున్సిపల్ కమిషనర్ జ్యోతి ఆధ్వర్యంలో స్వచ్ఛతాహీ సేవా - 2025 కార్యక్రమాన్ని నిర్వహించారు. కమిషనర్, అధికారులు, సిబ్బంది చెరువులో చెత్త చెదారాన్ని తొలగించారు.

పండిత్ దీన్ దయాల్‌కు ఘన నివాళి



వికారాబాద్‌లో దీన్‌దయాల్‌కు నివాళులర్పిస్తున్న నాయకులు

వికారాబాద్/మేడ్చల్ టౌన్/తాండూరు/కొడంగల్/మర్పల్లి/పరిగి/కులకచర్ల సెప్టెంబరు 25 (ఆంధ్రజ్యోతి): పండిత్ దీన్ దయాల్ ఉపాధ్యాయ జయంతిని పురస్కరించుకొని వికారాబాద్, మేడ్చల్ జిల్లాల్లో బీజేపీ నాయకులు వేడుకలు ఘనంగా నిర్వహించారు. వికారాబాద్ మండలంలో బీజేపీ మండల అధ్యక్షులు శివరాజ్ గౌడ్ ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. పటుచోట్ల మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు సదానందరెడ్డి, పార్లమెంట్ జాయింట్ కన్వీనర్ అమరేందర్ రెడ్డి, బీజేపీ కౌన్సిలర్ శ్రీదేవి, జిల్లా కార్యదర్శి రఘుపతి, నాయకులు సుధాకర్, శ్రీనివాస్, ప్రశాంత్, స్వాతి, నర్సిములు పాల్గొన్నారు. అలాగే మేడ్చల్‌లో బీజేపీ పట్టణ అధ్యక్షురాలు శైలజాహరినాథ్ ఆధ్వర్యంలో, తాండూరులో సీతారాంపేట్ వార్డు నం. 19 శక్తి కేంద్రం ఇంచార్జ్ జిల్లా కార్యదర్శి జుంటుపల్లి వెంకట్ అధ్యక్షతన, మర్పల్లి మండలంలో బీజేపీ మండల అధ్యక్షుడు రామేశ్వర్‌రెడ్డి, పరిగిలో బీజేపీ జిల్లా కార్యదర్శి పెంటయ్య, కులకచర్లలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కరణం ప్రహ్లాద్‌రావు ఆధ్వర్యంలో, కొడంగల్‌లో బీజేపీ నియోజకవర్గ నేతలు దీన్‌దయాల్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం మాట్లాడుతూ దీన్ దయాల్ జీవితం ప్రతీ ఒక్కరికి ఆదర్శం అన్నారు.

క్రైం కార్నర్

కూతురితో అసభ్యకరంగా ప్రవర్తించిన వ్యక్తిపై తండ్రి కత్తితో దాడి

యాలాల, సెప్టెంబరు 25(ఆంధ్రజ్యోతి): కూతురితో అసభ్యంగా ప్రవర్తించిన వ్యక్తిపై తండ్రి కత్తితో దాడి చేశాడు. ఈ ఘటన మండల కేంద్రంలో గురువారం చోటు చేసుకుంది. ఎస్ఐ విఠల్‌రెడ్డి తెలిపిన వివరాలిలా ఉన్నాయి. బెన్నూరు గ్రామానికి చెందిన బాలికతో అదే గ్రామానికి చెందిన అమృతప్ప అనే వ్యక్తి అసభ్యంగా ప్రవర్తించాడు. గమనించిన బాలిక తండ్రి అతడిపై కత్తితో దాడి చేశాడు. ఈ ఘటనలో అమృతప్ప తలకు తీవ్రమైన గాయాలయ్యాయి. వెంటనే అతడిని చికిత్స నిమిత్తం తాండూరులోని జిల్లా ఆసుపత్రికి తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

ర్యాపిడో డ్రైవర్‌పై కేసు నమోదు

ఘట్‌కేసర్ రూరల్, సెప్టెంబరు 25(ఆంధ్రజ్యోతి): విద్యార్థిని పట్ల అసభ్యకరంగా ప్రవర్తించిన ర్యాపిడో డ్రైవర్‌పై పోచారం ఐటీ కారిడార్ పోలీసుస్టేషన్‌లో కేసు నమోదైంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. విద్యార్థిని(18) పోచారం మున్సిపాలిటీలోని సంస్కృతి టౌన్‌షిప్‌లోని హాస్టల్‌లో ఉంటూ యంనంపేట్‌లోని శ్రీనిధి ఇంజినీరింగ్ కళాశాలలో బీటెక్ సెకెండియర్ చదువుతోంది. ఈ నెల 22న కళాశాల నుంచి హాస్టల్ వెళ్లడానికి ర్యాపిడో బైక్‌ను యాప్‌లో బుక్ చేసింది. ఎడ్ల రాజశేఖర్ అనే రైడర్ వచ్చి విద్యార్థినిని హాస్టల్ వద్ద దింపాడు. రేపటి నుంచి మూడు రోజులపాటు పరీక్షలు ఉన్నందున ప్రతీ రోజు కళాశాలకు తీసుకెళ్లి హాస్టల్‌కు తీసుకురావాలని రైడర్‌ను కోరింది. దీనికి అతను ఒప్పుకొని రెండు రోజులు హాస్టల్ నుంచి కళాశాలకు తీసుకెళ్లి పరీక్షలు ఐపోగానే హాస్టల్ వద్ద దింపాడు. పరీక్ష చివరి రోజు సాయంత్రం కళాశాల నుంచి హాస్టల్ వద్ద దింపే క్రమంలో గాంధీనగర్, ఎల్ఐజీ కాలనీ వెనుకకు రాగానే విద్యార్థిని పట్ల అసభ్యకరంగా ప్రవర్తించాడు. చేతులు, కాళ్లు తాకుతూ వేధింపులకు పాల్పడ్డాడు. దీంతో విద్యార్థిని పోచారం ఐటీ కారిడార్ పోలీసులను ఆశ్రయించి ఫిర్యాదు చేసింది. ఈ మేరకు కేసునమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

విద్యుత్ షాక్‌తో మేకల కాపరి మృతి

వికారాబాద్, సెప్టెంబరు 25(ఆంధ్రజ్యోతి): మండల పరిధిలోని రాళ్లచిట్టంపల్లి గ్రామంలో మేకల కాపరి విద్యుత్ షాక్‌తో మృతి చెందాడు. వివరాల్లోకి వెళ్తే.. అదే గ్రామానికి చెందిన రాము(35) మేకలను మేపుతూ పొలం అంచుకు వెళ్లాడు. ఈ క్రమంలో అడవి పందుల నుంచి పంట రక్షణకు ఓ రైతు వేసిన విద్యుత్ తీగలకు రాము తగలడంతో షాక్ గురై అక్కడికక్కడే మృతి చెందాడు. అతడితోపాటు ఓ మేక కూడా మృతి చెందింది. ఈ ఘటనతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

ఎన్ఎఫ్‌సీ నగర్‌లో చోరీ

ఘట్‌కేసర్ రూరల్, సెప్టెంబరు 25(ఆంధ్రజ్యోతి): ఘట్‌కేసర్ పోలీసుస్టేషన్ పరిధిలోని ఎన్ఎఫ్‌సీ నగర్‌లో ఓ ఇంట్లో చోరీ జరిగింది. పోలీసులు, బాధితులు తెలిపిన వివరాల ప్రకారం.. ఘట్‌కేసర్ మున్సిపాలిటీ పరిధిలోని ఎన్ఎఫ్‌సీనగర్‌లోని గణేష్‌నగర్‌లో ఉంటున్న పులిగిల్ల నర్సయ్య ఈ నెల 22న బంధువులు ఆస్పత్రిలో చేరితే చూడటానికి కుటుంబ సభ్యులతో కలిసి వెళ్లి తిరిగి గురువారం తిరిగి వచ్చాడు. ఇంట్లోకి వెళ్లి చూస్తే వస్తువులన్నీ చిందరవందరగా పడి ఉండటం గమనించి దొంగతనం జరిగిందని పోలీసులకు ఫిర్యాదు చేశాడు. బీరువాలోని 20 తులాల వెండి వస్తువులను ఎత్తుకెళ్లారని తెలిపాడు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

ర్యాగింగ్ భూతాన్ని తరిమికొట్టాలి



మాట్లాడుతున్న సీఐ బాలస్వామి

ఘట్‌కేసర్ రూరల్, సెప్టెంబరు 25(ఆంధ్రజ్యోతి): సమాజం నుంచి ర్యాగింగ్ భూతాన్ని తరిమికొట్టాలని ఘట్‌కేసర్ సీఐ బాలస్వామి తెలిపారు. ఘట్‌కేసర్ మున్సిపాలిటీ పరిధిలోని ఘనాపూర్‌లోని కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి ఇంజినీరింగ్ కళాశాలలో గురువారం యాంటీ ర్యాగింగ్‌పై నిర్వహించిన అవగాహన కార్యక్రమాన్ని జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీనియర్లు, జూనియర్లు స్నేహభావంతో మెలగాలన్నారు. ర్యాగింగ్‌కు పాల్పడి అమూల్యమైన జీవితాలను నాశనం చేసుకోవద్దని సూచించారు. ర్యాగింగ్‌కు పాల్పడితే కఠిన శిక్షలు ఉంటాయని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎస్ఐ అచ్చన శేఖర్, ప్రిన్సిపాళ్లు శ్రీనివాస్‌రెడ్డి, శ్రీనివాస్ కశ్యప్, ఏవో గుండ నాగరాజు, అధ్యాపకులు పాల్గొన్నారు.

పార్టీలకతీతంగా ఇందిరమ్మ ఇళ్లు



ఇళ్ల నిర్మాణాన్ని పరిశీలిస్తున్న మార్కెట్ కమిటీ చైర్మన్ ఆంజనేయులు

కులకచర్ల, సెప్టెంబరు 26 (ఆంధ్రజ్యోతి): పార్టీలకతీతంగా ఇందిరమ్మ ఇళ్లను పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో మంజూరవుతున్నాయని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు, మార్కెట్ కమిటీ చైర్మన్ బీఎస్ ఆంజనేయులు అన్నారు. గురువారం మండలంలోని ముజాహిద్‌పూర్ గ్రామంలో నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇళ్లను పరిశీలించి మాట్లాడారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సంతోష, మాజీ ఉప సర్పంచ్ చంద్రభూపాల్, కాంగ్రెస్ గ్రామ కమిటీ అధ్యక్షుడు షర్ఫొద్దీన్ పాల్గొన్నారు.

అంబేడ్కర్ విగ్రహ ఆవిష్కరణ పోస్టర్ విడుదల

చౌడాపూర్, సెప్టెంబరు 26 (ఆంధ్రజ్యోతి): మండలంలోని కొండాయపల్లిలో ఈ నెల 28న భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విగ్రహ ఆవిష్కణ సందర్భంగా గురువారం చౌడాపూర్‌లో అంబేడ్కర్, యువజన సంఘాలు, ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించారు. నాయకులు తుప్పల అశోక్, మందిపాల్ వెంకట్, దాసరి కరుణాకర్, పరిగి అశోక్, ఎల్గటి అశోక్‌కుమార్, మొగులయ్య, సురేశ్, కోస్గి కుమార్, మఠం రాజశేఖర్, చెన్నయ్య, మొగులయ్య పాల్గొన్నారు.

వైద్య శిబిరానికి స్పందన

మోమిన్‌పేట్, సెప్టెంబరు 26 (ఆంధ్రజ్యోతి): మోమిన్‌పేట్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గురువారం మహిళలకు వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి సుజల మాట్లాడుతూ మహిళలకు ప్రత్యేక వైద్యులు వైద్య పరీక్షలు నిర్వహించినట్లు తెలిపారు. మొత్తం 325 మంది మహిళలకు వైద్య పరీక్షలు చేసినట్లు తెలిపారు.

తాగునీటి సమస్య పరిష్కారానికి కృషి

దుద్యాల, సెప్టెంబరు 25 (ఆంధ్రజ్యోతి): గ్రామాల్లో తాగునీటి సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని బీజేపీ కొడంగల్ నియోజకవర్గ సీనియర్ నాయకుడు పూనంచంద్ లాహోటి అన్నారు. గురువారం మండలంలోని హస్నాబాద్ గ్రామంలో నూతనంగా రెండు తాగునీటి బోర్లను డ్రిల్లింగ్ చేయించారు. ఎంపీ నిధులతో గ్రామంలో రెండు బోర్లను వేయించినట్లు తెలిపారు. నాయకులు లక్ష్మారెడ్డి, శ్రీకాంత్, రాజు, భాస్కర్, మనోజ్‌రెడ్డి, అభినవ్, అజయ్ పాల్గొన్నారు.

ఎంపీకి కృతజ్ఞతలు



శ్రీకాంత్‌రెడ్డి

బంట్వారం, సెప్టెంబరు 25 (ఆంధ్రజ్యోతి): అడిగిన వెంటనే ఎల్ఓసీ అందజేసిన చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డికి ధన్యవాదాలని మాజీ ఎంపీటీసీ, బీజేపీ నాయకుడు శ్రీకాంత్ రెడ్డి గురువారం ప్రకటనలో తెలిపారు. మండలంలోని బస్వపూర్ గ్రామానికి చెందిన తలారి గోవింద్‌కు నాడీ(నరాల) సంబంధిత వ్యాధి చికిత్స కోసం రూ.2 లక్షలు అవసరం కాగా ఎంపీని కోరడంతో వెంటనే ఎల్ఓసీ అందించారని పేర్కొన్నారు.